ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం site.singidinews.com

శనివారం 8 ఆగస్టు 2026 | సంపుటి: 1 సంచిక: 52 పేజీలు 12 వెల: 6.50


Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్

**రూ.వేల కోట్ల జరిమానా**

సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది.

న్యూఢిల్లీ,ఆగస్ట్7 (సింగిడి)



2



2

అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం

## కఠినతరం

కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు



## వర్షాల కోసం వరుణయాగం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో యాగం
- పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్

2

రాష్ట్రంలో సమ ద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, క ష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు.

హైదరాబాద్,ఆగస్ట్7 (సింగిడి):

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

**గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు**

- ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక
- లోక్ సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

2



హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 7 (సింగిడి)

## తెలంగాణలో యువతతో నాటకాలు #TGFA

**టిజిఎఫ్‌ఏ కమిటీలపై యువతలో అసంతృప్తి**

**నాటక రంగంలోనూ అదే పరిస్థితి.. యువ కళాకారులకు చోటివ్వాలన్న డిమాండ్**

యువతకు ప్రాధాన్యం.. కొత్త తరానికి అవకాశాలు.. యువశక్తికి పెద్దపీట.. ఇదే ప్రజా ప్రభుత్వం చెబుతున్న పాలనా మాటలు. కానీ.. ఆ మాటలకు ఆచరణ ఎంత దూరంలో ఉంది..? సినిమా అవార్డుల కమిటీ నుంచి నాటక రంగ అవార్డుల వరకు.. సీనియర్ల అనుభవానికీ గౌరవం ఉండాల్సిందే.. కానీ అదే సమయంలో పదేళ్లు, పన్నెండేళ్లుగా రంగంలోనే ఉండి.. వేదికలపై నటిస్తూ.. దర్శకత్వం వహిస్తూ.. తెర వెనుక సాంకేతిక బాధ్యతలు మోస్తున్న యువతకు నిర్ణయ ప్రక్రియలో చోటెక్కడ..? సీనియర్ల అనుభవం అవసరమే.. కానీ కొత్త తరానికి అవకాశం లేకపోతే రేపటి నాయకత్వం ఎక్కడి నుంచి వస్తుంది..? యువతను ప్రోత్సహిస్తామని చెప్పే ప్రభుత్వం.. ఆ ప్రోత్సాహానికి అవార్డుల కమిటీలనే తొలి మెట్టుగా ఎందుకు మార్చకూడదు..? ఇప్పుడు తెలంగాణ నాటక రంగంలో వినిపిస్తున్న అసలు ప్రశ్నలు ఇవే.

- హైదరాబాద్, ఆగస్టు 7 (సింగిడి)

**కమిటీల్లో యువతకు చోటేదీ**

తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్‌కు సంబంధించిన నిర్ణయ, జ్యూరీ కమిటీల్లో అనుభవజ్ఞులకే ఎక్కువ ప్రాధాన్యం దక్కిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సినిమా రంగంలో కొత్త తరానికి చెందిన కళాకారులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు ఉన్నప్పటికీ.. నిర్ణయ ప్రక్రియలో వారికి తగిన ప్రాతినిధ్యం లేదన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది. అవార్డులు అందుకోవడంతో పాటు.. అవార్డుల ఎంపికలోనూ కొత్త తరానికి భాగస్వామ్యం కల్పించాలని వారు కోరుతున్నారు.

**నాటక రంగంలోనూ అదే చర్చ**

తెలంగాణ నాటక రంగ అవార్డుల ఏర్పాటుపైనా ఇప్పుడు యువ కళాకారుల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత పదేళ్లు, పన్నెండేళ్లుగా నాటక రంగంలో నిరంతరం పనిచేస్తున్న కళాకారులు, దర్శకులు, నిపుణులు, టెక్నిషియన్లకు కూడా ఎంపిక, నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించాలని కోరుతున్నారు. రంగంలో చేసిన కృషిని వయస్సుతో మాత్రమే కొలవకుండా.. అనుభవం, ప్రతిభ, సేవ ఆధారంగా ప్రాతినిధ్యం కల్పించాలన్న వాదన వినిపిస్తోంది.



**అవకాశం ఇవ్వాలన్న ఆవేదన**

నాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కొత్త తరం కీలక పాత్ర పోషిస్తోందని కళాకారులు చెబుతున్నారు. అలాంటి వారికి గుర్తింపుతో పాటు నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కూడా కల్పించాలని యువ నాటక కళాకారులు, నిపుణులు, దర్శకులు, టెక్నిషియన్లు కోరుతున్నారు. సీనియర్ల అనుభవానికి తోడు కొత్త ఆలోచనలు, ప్రయోగాలకు చోటు కల్పిస్తేనే రంగం మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడుతున్నారు.

**సీఎం మాటలు.. ఆచరణ ఏదీ**

తమ ప్రభుత్వం యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న నేపథ్యంలో.. ఆ విధానం అవార్డుల కమిటీల నుంచే ప్రారంభం కావాలని కళాకారులు కోరుతున్నారు. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే.. కొత్త తరానికి కూడా నిర్ణయ ప్రక్రియలో స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్న యువత ప్రాధాన్యత మాటల్లోనే కాకుండా.. సాంస్కృతిక రంగంలోనూ ఆచరణలో కనిపించాలన్నదే వారి ప్రధాన డిమాండ్.

**అనుభవానికి తోడు కొత్త శక్తి**

అవార్డుల కమిటీల్లో సీనియర్ల అనుభవం అవసరమే అయినా.. కొత్త తరానికి చెందిన కళాకారులు, దర్శకులు, టెక్నిషియన్లకు బాధ్యతలు అప్పగించడం ద్వారా భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్స్‌తో పాటు ప్రతిపాదిత నాటక రంగ అవార్డుల ప్రక్రియలోనూ సీనియర్ల అనుభవం—కొత్త తరపు ప్రతిభకు సమతుల్య ప్రాతినిధ్యం ఉండాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది.

తెలంగాణలో అధికారమే

## బీజేపీ టార్గెట్

**రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి గెలుపు సాధిస్తామన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని స్పష్టం చేసారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 7 (సింగిడి)



2

## యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలతో 'ఫంగీ లెదర్'


**పర్యావరణహిత ప్రత్యామ్నాయ తోలు తయారీ...**
**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు.. ప్రత్యేక ప్రదర్శన**

బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్త తంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది.

న్యూఢిల్లీ,ఆగస్ట్7 (సింగిడి)



2



2

బీసీల రక్షణకు

## ప్రత్యేక చట్టం

ప్రకటించిన ఏపీ సీఎం చంద్రబాబు

**ఇప్పటికే చట్టం ముసాయిదా సిద్ధమైందని చీరాలలో ప్రకటించిన ముఖ్యమంత్రి**

**బీసీ వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు స్పష్టీకరణ**

**చేనేత దినోత్సవం సందర్భంగా 'నేతన్న సేవలో' పథకం కింద రూ.179 కోట్లు విడుదల**

**ఆర్థిక కష్టాలున్నా, అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడబోమని చంద్రబాబు స్పష్టం**

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీల) సంక్షేమం, సంరక్షణే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, వారి ప్రయోజనాలను కాపాడేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే 'బీసీ సంరక్షణ చట్టం' ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు.

- అమరావతి, ఆగస్టు 7 (సింగిడి)



2

నిజాయితీ ఉంటే అమిత్ షాతో

## రాజీనామా చేయించండి

**మోహన్ భాగవత్‌కు కేసీ వేణుగోపాల్ సవాల్**

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల జెన్-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు.

న్యూఢిల్లీ,ఆగస్ట్7 (సింగిడి)

హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్

## కొత్త క్లౌడ్ రీజియన్

ఏఐ సేవలకు మరింత ఊతం

2




ప్రముఖ టెక దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారత్‌లో తన క్లౌడ్ సేవలను మరింత విస్తరించింది. హైదరాబాద్ కేంద్రంగా "ఇండియా సౌత్ సెంట్రల్" పేరుతో తన నూతన క్లౌడ్ రీజియన్‌ను ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ఏర్పాటుతో దేశంలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్ల సంఖ్య నాలుగుకు చేరుకుంది.

- హైదరాబాద్,ఆగస్ట్7 (సింగిడి):

నేతన్న పథకాలను

## పునరుద్ధరించండి

**జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ**

**నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు**



2

బోనాల పండగ ఎఫెక్ట్

## మందు బంద్

**సైబరాబాద్ పరిధిలో మద్యం దుకాణాల మూసివేత**

**ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలపై నిషేధం**



2

సామాజిక వివక్ష ఉన్నంతకాలం

## రిజర్వేషన్లు అవసరమే

**స్వలింగ సంపర్కుల సహజీవనానికి చట్టబద్ధత కల్పించాలన్న ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్**

2

## గిగ్ వర్కర్ల నిరవధిక సమ్మె

**తెలంగాణలో నిలిచిపోనున్న యాప్ ఆధారిత సేవలు..**

**ఓలా, ఉబర్, స్విగ్గీ, జొమాటో సహా పలు సంస్థల సేవలు బంద్**

**సంక్షేమ బోర్డు ఏర్పాటు, కనీస ఛార్జీల ఖరారు చేయాలని డిమాండ్**

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జేఏసీ ఆరోపణ**

2



## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరి గుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

## నేతన్న పథకాలను పునరుద్ధరించండి

**హైదరాబాద్,ఆగస్ట్7 (సింగిడి):**
జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాల కోసం వరుణయాగం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

## సామాజిక వివక్ష ఉన్నంతకాలం రిజర్వేషన్లు అవసరమే


రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్వలింగ సంపర్కుల సంబంధాలు, రిజర్వేషన్లు, మహిళల పాత్ర వంటి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. ముంబైలో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్వలింగ సంపర్కుల సహజీవనానికి చట్టపరమైన గుర్తింపు ఉండాలని, అయితే వారి బంధాన్ని వివాహంగా గుర్తించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. స్వలింగ సంపర్కులు కూడా సమాజంలో భాగమేనని, వారికి తగిన స్థానం కల్పించాలని భగవత్ అన్నారు. వారి సహజీవనం కోసం స్పష్టమైన నియమాలు, చట్టాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, దీనిని వివాహ వ్యవస్థతో ముడిపెట్టవద్దని స్పష్టం చేశారు. "భారతీయ సమాజంలో వివాహం అంటే కేవలం ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించడం మాత్రమే కాదు. మంచి సంతానాన్ని పెంచి, బలమైన సమాజాన్ని నిర్మించేందుకు ఏర్పాటు చేసుకున్న ఒక పవిత్రమైన వ్యవస్థ. ప్రస్తుతం ఉన్న ఈ విధానాన్ని మార్చడం వల్ల అనవసర సంఘర్షణలు తలెత్తుతాయి. అందుకే స్వలింగ సంపర్కుల కలయికను వివాహంగా పరిగణించకూడదు" అని ఆయన వివరించారు.ఇతర అంశాలపై మాట్లాడుతూ, సామాజిక వివక్ష ఉన్నంత కాలం దేశంలో రిజర్వేషన్లు అవసరమేనని భగవత్ పునరుద్ఘాటించారు. దీనిని రాజకీయ అంశంగా మార్చవద్దని హితవు పలికారు. సరిదిద్దే చర్యలను నిజాయతీగా అమలు చేస్తే, భవిష్యత్తులో రిజర్వేషన్ల అవసరం లేకుండా పోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా, పాకిస్థాన్‌తో సంబంధాల గురించి ప్రస్తావిస్తూ, సంఘర్షణల సమయంలో ప్రజలు ప్రభుత్వం చెప్పిన దానినే అనుసరించాలని సూచించారు. శాంతి, సామరస్యంతో మెలగడమే భారతీయ పరిష్కారమని, శాశ్వత ద్వేషం ఉండకూడదని, ఎందుకంటే మానవత్వం ఒక్కటేనని అన్నారు. సంఘ్‌లో మహిళల పాత్రపై స్పందిస్తూ, వారి పాత్ర పురుషులతో సమానమైనదని, ఒకరికొకరు పరిపూరకమైనవారని తెలిపారు. ఇరు వర్గాల కార్యకలాపాల్లో జోక్యం ఉండకూడదనే ఉద్దేశంతోనే మహిళల కోసం ప్రత్యేక సమాంతర సంస్థ ఉందని, సంఘ్‌లో మహిళలకు స్థానం లేదనే వాదనను ఆయన తోసిపుచ్చారు.

## నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి

తేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నియంత్రిస్తోంది. వారికి జెన్ జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్‌కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్ గన్స్, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి. కానీ దీనిపై ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు

# మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్

ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని,




వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.

# బోనాల పండగ ఎఫెక్ట్... మందు బంద్

**సైబరాబాద్ పరిధిలో మద్యం దుకాణాల మూసివేత**

**ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలపై నిషేధం**

**ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని ప్రకటన**

**శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయమన్న పోలీసులు**

**హైదరాబాద్,ఆగస్ట్7 (సింగిడి):**
హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాల నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కీలక ఆదేశాలు వెలువడ్డాయి. పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా, ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని మద్యం దుకాణాలను మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమి



షనర్ ఎం. రమేశ్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు ఆగస్టు 9 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమల్లో ఉంటాయి. కుకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను మూసివేయాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అయితే, స్టార్ హోటళ్లు మరియు రిజిస్టర్డ్ క్లబ్బుల లోని బార్లకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు లభించింది. తెలంగాణ వ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ పరిసరాల్లో అత్యంత వైభవంగా జరిగే బోనాల ఉత్సవాల దృష్ట్యా ఈ ఆంక్షలు విధించారు. ఇప్పటికే హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కూడా ఇటువంటి ఆంక్షలే అమలులో ఉన్నాయి.

# తెలంగాణలో అధికారమే బీజేపీ టార్గెట్

తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరు, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజక వర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937



మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభరు పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.




# గిగ్ వర్కర్ల నిరవధిక సమ్మె

**హైదరాబాద్,ఆగస్ట్7 (సింగిడి):**
తెలంగాణలో యాప్ ఆధారిత వాహన, ఫుడ్ డెలివరీ సేవలకు శనివారం నుంచి బ్రేక్ పడనుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి క్యాబ్ సర్వీసులతో పాటు స్విగ్గీ, జొమాటో, జెప్టో వంటి ఫుడ్ డెలివరీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోనున్నాయి. ఆగస్టు 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు గిగ్ వర్కర్ల 'జాయింట్ యాక్షన్ కమిటీ' (జేఏసీ) ప్రకటించింది. హైదరాబాద్ నాంపల్లిలోని గిగ్ ఆఫీసులో సమావేశమైన 16 సంఘాల ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సరైన స్పందన లేకపోవడంతోనే సమ్మెకు దిగుతున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫారం వర్కర్స్ రూల్స్‌ను అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. యాప్ ఆధారిత రవాణా సేవలకు కనీస ఛార్జీ, కిలోమీటర్‌కు, నిమిషానికి న్యాయపరమైన ఛార్జీలను నోటిఫై చేయాలని కోరుతున్నారు. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలకు అనుగుణంగా కనీస ఛార్జీలు నిర్ణయించి, డ్రైవర్లు, డెలివరీ సిబ్బందికి స్థిరమైన ఆదాయం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమతో సమావేశమై పలు హామీలు ఇచ్చారని, వాటిని ఇంతవరకు నెరవేర్చలేదని జేఏసీ నేతలు గుర్తు చేస్తున్నారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారని, కానీ ఆ హామీలు అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ సంస్థలు అమలు చేస్తున్న అన్యాయమైన ఛార్జీల వల్ల తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, అందుకే సమ్మె తప్ప మరో మార్గం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 16 సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని, ప్రజలు తమకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ సమ్మెతో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రయాణికులు, ఫుడ్ డెలివరీ సేవలపై ఆధారపడిన వారు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

## యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

శిలీంధ్రాల (ఫంగస్)లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివ ద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్-హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిశరాజ్ మహాపాత్ర, వివేక సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివ ద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ ప్లాస్టికలేకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు. ఫంగీ లెదర్ తయారీ తర్వాత మిగిలిపోయే సేంద్రియ పదార్థాలను కూడా పూర్తిగా రీసైకిల్ చేయడం వల్ల వ్యర్థాలు దాదాపు ఉండవు.

# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం

శుక్రవారం బాపట్ల జిల్లా చీరాలలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. "బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుంది. వారి సంక్షేమంతో పాటు, రక్షణ కల్పించేందుకు ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం" అని ఆయన అన్నారు. కేవలం చట్టం మాత్రమే కాకుండా, వివిధ బీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రెండేళ్లలో రూ.505 కోట్లు అందించామని, వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించామని గుర్తుచేశారు. అంతేకాకుండా, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు 3 కిలోవాట్లకు అదనంగా రూ.20 వేల సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రజలందరికీ రూ.2.5 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 71,536 అర్హులైన చేనేత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున, మొత్తం రూ.179 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశారు. చేనేత వృత్తి భారతీయ సంస్కృతికి ప్రతీక అని, చేనేత కళాకారులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.




గత పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నామని, పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణంతో రాష్ట్రానికి 'బ్రాండ్ ఇమేజ్' తీసుకువస్తుంటే, కొందరు 'గొడ్డలి జనరేషన్' కుట్రలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

**కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7 (సింగిడి):**
అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్త త ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని j¶ఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్లౌడ్ రీజియన్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఎంటర్‌ప్రైజ్ సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వెల్లడించింది. తెలంగాణలో ఏర్పాటైన ఈ నూతన రీజియన్ ద్వారా వినియోగదారులు తమ డేటాను స్థానికంగానే భద్రపరుచుకోవచ్చు. దీనివల్ల అత్యున్నత భద్రతతో పాటు వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉండగా, తాజా విస్తరణతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. సేవల్లో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఈ కేంద్రంలో అవైలబిలిటీ జోన్‌లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 2030 నాటికి నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఇందులో "జీరో-వాటర్ కూలింగ్" సాంకేతికతను వినియోగిస్తున్నారు. అదానీ గ్రూప్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక, పీబీ పే వంటి ప్రముఖ భారతీయ సంస్థలు ఇప్పటికే ఈ హైదరాబాద్ రీజియన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. భారత్‌లో డిజిటల్, ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులలో భాగంగా ఈ నూతన రీజియన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక మాట్లాడుతూ, ఏఐ సాంకేతికతతో విలువైన ఫలితాలను సాధించాలంటే, డేటాకు సమీపంలో నమ్మకమైన మౌలిక సదుపాయాలు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.




## పీహెచ్‌సీల భవన నిర్మాణ పనులు..
# శరవేగంగా పూర్తి చేయాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- మంత్రి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష
- హెల్త్, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, డ్రింకింగ్ వాటర్, అగ్రికల్చర్, రెవిన్యూ, ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలలో జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల అమలుపై చర్చ



**సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు 7 (సింగిడి):** సంగారెడ్డి జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలపై చర్చించారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ స్థానంలో విధుల్లో మరొక నకిలీ డాక్టర్ విధులు నిర్వహిస్తున్న ఘటన పై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ డిసిహెచ్ఎస్, ఆస్పత్రి సూపరింటెండెంట్ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంకోల్ , సింగీతం పీహెచ్సిల ప్రారంభోత్సవంపై డీఎంహెచ్వో చర్చించారు. బర్దిపూర్ , సుల్తాన్ పూర్, నేరడిగుంట పీహెచ్సి ల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జిల్లా లో సీజనల్ వ్యాధుల నియంత్రణ, చేపట్టిన చర్యలు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా జిల్లాలో నమోదైన కేసులను అడిగి మంత్రి తెలుసు కున్నారు. మందులు, ఎక్విప్మెంట్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, డ్రగ్స్ లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ, పటాన్ చెరు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, జహీరాబాద్ ఎం సి హెచ్ లను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జి జి హెచ్ , మెడికల్ కాలేజీ లలో వైద్య సౌకర్యాలపై మంత్రి చర్చించారు. జి జి హెచ్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా సిఎంఎస్ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. విద్య శాఖలో చేపట్టిన కార్యక్ర మాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. జిల్లాలో 1 లక్ష 30 వేల మంది విద్యార్థులు చదువు తున్నారని జిల్లా విద్య శాఖ అధికారి తెలిపారు. అన్ని ప్రభుత్వ స్కూల్స్‌లో మిడ్ డే మిల్స్ అందిస్తున్నామన్నారు. కంది, పటాన్ చెరు, సంగారెడ్డి మండలాల్లో బ్రేక్ ఫాస్ట్ ను విద్యార్థులకు అందిస్తున్నామని సమీక్షలో తెలిపారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. స్కూల్ లలో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, మరుగు దొడ్లు ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి వెల్లడించారు. పీహెచ్సీ లు, అంగన్వాడి లు, స్కూల్స్, KGBV, మోడల్ స్కూల్స్ , జెడ్ పి హెచ్ ఎస్ లలో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజ్, మరుగు దొడ్లు ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ , మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. సంక్షేమ హాస్టల్స్ పనితీరు మెరుగు పడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. అద్దె భవనాలలో నడుస్తున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల జారీ పై మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ప్రధానంగా చర్చించారు. ఈ నెల 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పర్యటన నేపథ్యం లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పై అధికారులు సిద్ధం కావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా పై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు చర్చించారు. మంజీర, సింగూరు ప్రాజెక్టులో నీటి మట్టం పై మంత్రి ఆరాతీశారు. బోరంచ, భూచారెడ్డి పల్లి ఇంటెక్ వెల్ ల ద్వారా నీటి సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా వాస్తవికత ను దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో ఎదురయ్యే పరిస్థితులపై యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లాలో 876 గ్రామాలు, సంగారెడ్డి 852 గ్రామాలు, 9 మున్సిపాలిటీ లు జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గ వర్గాల పరిధిలోని 472 గ్రామాల లో మెరుగైన మంచి నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు

- ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
- వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్ట్ 7 (సింగిడి):** ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగు పై పూర్తిగా ఆధారపడకుండా, ప్రత్యామ్నాయ పంటల సాగు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. ప్రస్తుత వాతావరణ అంచనాలు, నీటి లభ్యత, జలాశయాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని, అందువల్ల వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను నిరంతరం అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు, వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను
# ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో, ఆగస్టు ,07 (సింగిడి):** జిల్లాలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా సృజనాత్మకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారుశుక్రవారం రోజున కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై తగు ఆదేశాలు జారీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలను సాంప్రదాయబద్ధంగా ఇన్నోవేటివ్‌గా నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే అతిధులు, విద్యార్థులు, ప్రజలు, మీడియా వారు అందరూ సౌకర్యవంతంగా కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ముందస్తుగా ఇన్విటేషన్స్ పంపించాలని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం పోలీస్ పెరేడ్ నిర్వహణ, ముఖ్య అతిథి ప్రసంగం, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై వివిధ శాఖల ద్వారా శకటాల ప్రదర్శన, స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దేశభక్తి మరియు సాంప్రదాయక పాటలపై విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి కార్యాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ, పోచమ్మ తల్లి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే..

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ "బి" కాలనీలోని శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు యాదవ్, నర్సింగ్ రావు, తిరుపతి యాదవ్, అమర్నాథ్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, ప్రసాద్, శంకర్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, దూలప్ప, సింగారం మల్లేష్, శేఖర్, శివ నాయక్, జునైద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతో కొంపల్లి అభివృద్ధికి కృషి

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (సింగిడి):** సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే ఈ ఉమామహేశ్వర కాలనీలో గత 12 ఏళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుకై అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతోపాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో కూడా ఉమామహేశ్వర కాలనీలో అన్ని మౌలిక వసతులతో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. అంతకముందు బోనాల పండుగను పురస్కరించుకొని ఉమామహేశ్వర కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ లావణ్య, డిఈలు సామ్రాట్, తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వినోద్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ షేక్ రియాజుద్దీన్, నాయకులు షన్ను, కాలనీ జనరల్ సెక్రెటరీ రాధా, కాలనీవాసులు వెంకటయ్య, రాజిరెడ్డి వెంకటరాజు, మహేష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో బోనాల వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 7 (సింగిడి):** బొల్లారం నారాయణ పాఠశాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని, ఉపాధ్యాయులు. విద్యార్థులు. బోనాల వేడుకలు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులు పోతరాజుల ప్రత్యేక వేషధారాలతో ఆకట్టుకున్నారు, నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోకి చేరుకొని పూజలు, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.ఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ డా జాస్మిన్ మాథ్యూస్, కో ఆర్డినేటర్ దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై సమీక్ష



**అల్వాల్, ఆగస్టు 7 (సింగిడి):** అల్వాల్ మండల కేంద్రంలో శుక్రవారం పంచశీల కమ్యూనిటీ హాల్లో బి ఎల్ ఎ ,బి ఎల్ ఓ, లతో మండల తాసిల్దార్ రాములు సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ అమలు. ఓటర్ జాబితా సవరణ. ఇంటింటి సర్వే తదితర అంశాలపై అల్వాల్ మండల ఎమ్మార్వో రాములు సమీక్షించారు. సర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం సమర్థ వంతం గా పూర్తి చేయాలని సూచించారు.

## మరోసారి పరమత సహనాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఆగస్టు 07(సింగిడి):** పరమత సహనం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంజి రోడ్డు లో గల చోటి మసీదు ప్రార్థన స్థలానికి చెందిన స్థలంలో 25 లక్షల రూపాయల సొంత నిధులతో భవనాన్ని నిర్మించి మసీదు నిర్వాహకులకు అందించారు.. ఈ మేరకు శుక్రవారం మత పెద్దల సమక్షంలో భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోటి మసీదు ఆర్థిక అవసరాలు తీర్చడంలో నూతన భవనం సహాయకారిగా ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అన్ని మతాలు శాంతి, ప్రేమ, మానవత్వాన్నే బోధిస్తాయని అన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో జీవించే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందించడంలో భాగంగా నేటి వరకు సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు, 100కు పైగా మసీదులు, 20 కి పైగా చర్చిలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రెహ్మాన్, ఇక్బాల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# రక్షణ నేత్రంతో భద్రత మరింత పటిష్టం

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్



**వికారాబాద్, ఆగస్టు 7(సింగిడి):** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా పోలీసులు ప్రతిష్ఠాత్మకమైన వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పరిగి, తాండూర్, చెంగోముల్, మర్పల్లి, మోమిన్‌పేట్, నవాబ్‌పేట్, కొడంగల్ మరియు ఇతర పోలీస్ స్టేషన్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడినట్లు చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, వాటిని సీసీటీవీ నిఘా వ్యవస్థతో అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలో తమ ఆదేశాల మేరకు నేను సైతం కార్యక్రమం ద్వారా 1,040 సీసీటీవీ కెమెరాలు, ప్రజల భాగస్వామ్యంతో 756 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయగా, మొత్తం కొత్తగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల సంఖ్య 1,796కు చేరిందని ఆమె తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ తమ పరిధిలో సీసీటీవీ కవరేజీ విస్తరణ కోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ అఫ్ యాక్షన్ ) సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అలాగే జిల్లాలో పనిచేస్తున్న దాదాపు అన్ని సీసీటీవీ కెమెరాలకు జియో ట్యాగింగ్ ప్రక్రియ పూర్తయిందని కూడా ఆమె తెలిపారు. నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేయడానికి జిల్లాలోని ముఖ్యమైన కూడళ్లు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు మరియు ఇతర సున్నితమైన ప్రాంతాల్లో 20 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏ ఎన్ పి ఆర్ ) కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, అత్యాధునిక పీటీజెడ్ (పి టీ జడ్ పాన్–టిల్ట్–జూమ్) మరియు నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీటీవీ కెమెరాలు కేవలం నేరాల దర్యాప్తుకు మాత్రమే కాకుండా, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల గుర్తింపు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల దర్యాప్తులో కీలకమైన ఆధారాలను అందించడం ద్వారా అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని ఎస్పీ వివరించారు. గ్రామాలు, పట్టణాలు, ప్రార్థనా మందిరాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, బ్యాం కులు, పెట్రోల్ బంకులు, అపార్ట్‌మెంట్ సముదాయాలు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే "నేను సైతం" కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని, మరింత సురక్షితమైన, భద్రమైన వికారాబాద్ జిల్లా నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సీసీటీవీ కెమెరా అనేది కేవలం ఒక పరికరం మాత్రమే కాదు; అది ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే ఒక నిశ్శబ్ద పోలీసు అధికారి. ప్రజల సహకారంతో వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అత్యంత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని ఆమె తెలిపారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు



**సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు 7 (సింగిడి):** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ), సంగారెడ్డి ఆధ్వర్యంలో గౌరవనీయులైన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. సౌజన్య పటాన్‌చెరు మండలంలోని ఇంద్రేశం, పెద్దకంజర్ల తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన రాజ్యాంగబద్ధమైన హక్కులు, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, విద్య, ఆరోగ్యం, ఉపాధి, భూ హక్కులు, అటవీ హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, భాష, జీవన విధానాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం అందించడంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్‌ల ద్వారా త్వరితగతిన న్యాయం అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా మహిళల హక్కులు, బాలల హక్కులు, పోక్సో చట్టం, గృహహింస నిరోధక చట్టం, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ర్యాగింగ్ నిరోధం, బాధితులకు అందించే పరిహార పథకం, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను నిరోధించడంలో చైతన్య వంతులుగా ఉండాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు కూడా న్యాయ అవగాహన కల్పించి చట్టాల పట్ల గౌరవాన్ని పెంపొందిం చాలని పిలుపునిచ్చారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవా సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలని, ప్రతి ఒక్కరూ న్యాయ సేవా సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తప్పవు

ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (సింగిడి):** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, కుత్బు ల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ గాజులరామారం చౌరస్తా నుండి మహాదేవపురం వరకు ఉన్న రహదారి ఆక్రమణలను శుక్రవారం అధికారులు తొలగించారు. సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు కట్టినచో అట్టి అక్రమ కట్టడాలుపై కఠిన చర్యలు తీసుకోబడునని గాజులరామారం ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఆర్. సుమిత్ర, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ బి. సరిత సేన్ తమ సిబ్బందితో కలిసి పాల్గొని పర్యవేక్షించారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
8-8-2026

# ఎడిటోరియల్

Editorial

## కాలిపోయింది భవనం కాదు... పాలకుల మనస్సాక్షి!”

### లాభాల కోసం ప్రాణాల బలి... ఇదేనా వికసిత భారత్?

ఢిల్లీలో జరిగిన అగ్నిప్రమాదం ఒక సాధారణ ప్రమాదం కాదు. అది వ్యవస్థ చేసిన హత్య. అది నిర్లక్ష్యం చేసిన నరమేధం. అది అవినీతి, అధికారుల కుమ్మక్కు, కార్పొరేట్ దాహం కలిసి రాసిన మరణ శాసనం.

ఒక సాధారణ “బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్” వసతి కేంద్రంగా అనుమతి పొందిన భవనం, ఒక్కసారిగా 26 గదుల వాణిజ్య హోటల్‌గా ఎలా మారింది? ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే – అధికార యంత్రాంగం అవినీతి ముందు మోకరిల్లింది. డబ్బు సంచుల ముందు చట్టాలు మూగబోయాయి. భద్రతా నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి.

ఇది వ్యక్తిగత తప్పిదం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ స్వభావం. లాభం కోసం ఎంతటి ప్రమాదాన్నైనా భరించే సంస్కృతి. మనిషి ప్రాణం కంటే లాభం ముఖ్యం అనే ఆర్థిక తత్వం. భవనం యజమాని ఎక్కువ గదులు పెంచుకొని మరింత డబ్బు సంపాదించాలని చూశాడు. అధికారులు తమ వాటా తీసుకొని కళ్లు మూసుకున్నారు.

**ఫలితం.. నిరపరాధుల ప్రాణాలు బూడిదయ్యాయి.**

అగ్నిప్రమాదం సంభవించిన తర్వాతకూడా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా కనిపించింది. గంటల తరబడి భవనం మంటల్లో కాలుతుంటే, లోపల చిక్కుకున్నవారు ఆర్తనాదాలు చేస్తుంటే, రక్షించాల్సిన అధికారులు కనిపించలేదు. ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు పనిచేయలేదు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోయాయి. భవనం నుంచి ప్రాణభయంతో దూకుతున్న వారిని కాపాడేందుకు సాధారణ ప్రజలు పరుపులు తెచ్చి పట్టుకోవాల్సి వచ్చింది. ప్రజలు ప్రభుత్వం చేయాల్సిన పని చేశారు. ప్రభుత్వం ప్రేక్షకుడిగా నిలిచింది.

ఇది ఒక్క ఢిల్లీ కథ కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి. గుజ రాత్‌లో మోర్బీ వంతెన కూలినప్పుడు కూడా ఇదే జరిగింది. రాజ్‌కోట్ గేమింగ్ జోన్ అగ్నిప్రమాదంలో పిల్లలు సజీవదహ నం అయినప్పుడు కూడా ఇదే జరిగింది. పాఠశాలలు, హాస్టళ్లు, ఫ్యాక్టరీలు, మాల్స్, ఆసుపత్రులు – ఎక్కడ చూసినా భద్రత కంటే లాభాలకే ప్రాధాన్యం.

బీజేపీ ప్రభుత్వం తరచూ “వికసిత భారత్”, “అమృతకాలం”, “విశ్వగురు” అంటూ భారీ ప్రచారం చేస్తోంది. కానీ సామాన్య ప్రజల ప్రాణ భద్రత విషయంలో మాత్రం పరిస్థితి దారుణంగా ఉంది. కోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చు చేసే ప్రభుత్వం, భద్రతా తనిఖీలు కఠినంగా అమలు చేయడంలో ఎందుకు విఫలమవుతోంది? ఎందుకు అక్రమ నిర్మాణాలు పెరుగుతు న్నాయి? ఎందుకు ప్రతి ప్రమాదం తర్వాత మాత్రమే అధికారులు మేల్కొంటారు?


ప్రమాదం జరిగిన వెంటనే ఒక సంతాప ప్రకటన, కొన్ని లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక విచారణ కమిటీ, మీడియా హడావిడి. కొన్ని రోజుల తర్వాత కేసు చల్లారిపోతుంది. బాధిత కుటుంబాలు తమ కన్నీళ్లతో ఒంటరిగా మిగిలిపోతాయి. కానీ అసలు నేరస్తులు, అక్రమాలకు అనుమతి ఇచ్చిన అధికారులు, రాజకీయ అండదండలు అందించిన పెద్దలు మాత్రం తప్పించుకుంటారు.

ప్రజల ప్రాణాల కంటే పెట్టుబడిదారుల లాభాలకు విలువ ఇచ్చే వ్యవస్థలో ఇలాంటి విషాదాలు ఆగవు. ప్రజల భద్రత, నివాస హక్కు, పనిస్థల భద్రతలను ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తించే ప్రజాకేంద్రీకృత విధానాలు వచ్చినప్పుడే మార్పు సాధ్యం. ఈ అగ్నిప్రమాదంలో కాలిపోయింది కేవలం ఒక భవనం కాదు. కాలిపో యింది ప్రభుత్వ బాధ్యత. కాలిపోయింది అధికారుల నిజాయితీ. కాలిపో యింది “వికసిత భారత్” అనే నినాదం వెనుక ఉన్న వాస్తవ ముఖచిత్రం.

ప్రశ్న ఒక్కటే – ఈ దేశంలో సామాన్యుడి ప్రాణానికి విలువ ఎప్పుడు వస్తుంది? లేక మరో ప్రమాదం, మరో సంతాప సందేశం, మరో విచారణ కమిటీ కోసం ఎదురు చూడాలా?

## 277 కోట్ల వీక్షణల ఖాన్ సార్ సంస్థపై దాడి...

### విద్యా రంగంలో పెను సంచలనం!




డిజిటల్ విద్యా వేదికలపై 277 కోట్లకు పైగా వీక్షణలు, 2.59 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్ల ఆదరణతో గుర్తింపు పొందిన ప్రముఖ విద్యావేత్త ఫైజల్ ఖాన్ (ఖాన్ సార్) నేతృత్వంలోని 'ఖాన్ గ్లోబల్ స్టడీస్' సంస్థకు సంబంధించిన ఒక వార్త ప్రస్తుతం చర్చనీయాంశమైంది. గతంలో ఒక ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ నుండి వచ్చిన రూ. 107 కోట్ల భారీ ఆఫర్‌ను సైతం ఆయన తిరస్కరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన బీహార్ పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాలలో ఖాన్ సంస్థకు చెందిన విద్యార్థులు రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత సాధించారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన రాహుల్ కుమార్, అమిత్ పాశ్వాన్, ప్రియా కుమారి వంటి పలువురు నిరుపేద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సమాచారం. అయితే, విద్యార్థులు విజయానందంలో ఉండగానే, జూన్ 2, 2026 రాత్రి బీహార్ రాజధాని పాట్నాలోని ముసల్లాపూర్ హాట్ ప్రాంతంలో ఉన్న సదరు విద్యాసంస్థ పరిసరాల్లో ఒక హింసాత్మక ఘటన చోటుచేసుకున్నట్లు సోషల్ మీడియా వేదికలపై కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, కారణాలపై భిన్నమైన వాదనలు ప్రచారంలో ఉన్నాయి. దీనిపై వాస్తవ పరిస్థితి ఏమిటనేది అధికారిక వర్గాలు లేదా సదరు విద్యాసంస్థ నిర్ధారించాల్సి ఉంది.

**ఫిర్యాదు, సీసీటీవీ ఫుటేజీలు, పోలీసుల దర్యాప్తు**

ఢిల్లీ, పాట్నా వంటి నగరాలలో అనేక కోచింగ్ సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయనే విమర్శలు ఉన్న తరుణంలో, ఖాన్ సార్ తక్కువ ఖర్చుతో విద్య అందిస్తున్నారనే అభిప్రాయం పలువురు విద్యార్థుల్లో ఉంది. ఈ నేపథ్యంలో జరిగిన దాడి పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది కేవలం వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక విద్యా రంగంలో పెరుగుతున్న పోటీ, వ్యాపార ప్రయోజనాలు లేదా ఇతర కారణాల ప్రభావమా? అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. విద్యా రంగంలో పెరుగుతున్న వాణిజ్యీకరణపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్న నేపథ్యంలో, రాత్రి సమయంలో జరిగిన దాడిలో సంస్థ బోర్డులు, హోర్డింగులు ధ్వంసం కావడం, అలాగే విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది గాయపడడం వంటి ఘటనలు విద్యా కేంద్రాల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యేలా చేస్తున్నాయి.

**తుపాకీ కాల్పుల కలకలం – దర్యాప్తులో కొత్త కోణాలు**

సంచలన ఘటనకు సంబంధించి ఖాన్ సార్ మేనేజర్ ఇచ్చిన అధికారిక లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా పాట్నా పోలీసులు రంగంలోకి దిగి సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. దాడి వెనుక ప్రత్యర్థి సంస్థకు చెందిన కొందరి ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయని పేర్కొంటూ, పోలీసులు కొందరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించబడింది. దాడి జరిగిన ప్రారంభ సమయంలో తుపాకీ కాల్పులు జరిగాయని ఖాన్ సార్ వర్గం ఆరోపించినప్పటికీ, పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో ప్రత్యర్థుల వైపు నుంచి ఎలాంటి కాల్పులు జరగలేదని తేలింది. అదే సమయంలో, ఆందోళనకర పరిస్థితుల్లో స్వీయ రక్షణ కోసమే అయినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా ఖాన్ సార్ వ్యక్తిగత భద్రతా సిబ్బందికి చెందిన కొందరు గాల్లోకి కాల్పులు జరిపినట్లు వీడియో ఆధారాలు లభించినట్లు, పోలీసులు ఇద్దరు గార్డులను అరెస్ట్ చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇరు పక్షాలకు సంబంధించిన అంశాలను చట్టపరంగా విచారిస్తున్నామని, కేసులో పూర్తి నిజానిజాలు కోర్టు విచారణ అనంతరం మాత్రమే తెలుతాయని అధికారులు స్పష్టం చేశారు.

**దాడి కంటే పెద్ద ప్రశ్న – విద్య సేవా? వ్యాపారా?**

ఒకప్పుడు దేశానికి నలంద, విక్రమశిల వంటి గొప్ప విద్యా సంపదను అందించిన బీహార్ గడ్డపై నేడు విద్యా రంగంలో ఇటువంటి అనాగరిక ఘటనలు చోటుచేసుకోవడం సమాజ గమనాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ ఉదంతంపై స్పందించిన బీహార్ విద్యాశాఖ మంత్రి మిథిలేష్ తివారీ, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కోచింగ్ సంస్థల నియంత్రణ, విద్యార్థుల భద్రత కోసం ఒక కఠినమైన నిర్దిష్ట విధానాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. విద్యా రంగంలో చేసిన సేవలకు గాను అధికారికంగా 'ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ -- బీహార్ 2024' అవార్డు అందుకున్న ఖాన్ సార్, పోటీ పరీక్షల విద్యార్థుల్లో విశేష ఆదరణను సంపాదించుకున్నారు. డిజిటల్ విద్యా రంగంలో ఆయన ప్రభావం కూడా గణనీయంగా పెరిగింది. అయితే, ఈ సంఘటన వ్యక్తులకన్నా పెద్దదైన ఒక ప్రాథమిక ప్రశ్నను సమాజం ముందుంచుతోంది. విద్య అనేది నిరుపేదలకు అందించే పవిత్రమైన సేవా రంగమా? లేక కేవలం వ్యాపార పోటీకి వేదికగా మారుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యా రంగంలో పారదర్శకత, నైతిక విలువలు, విద్యార్థి సంక్షేమం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464



## అన్నం అమృతమా?... అణువణువు విషమా?

### నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

*ప్రతి మనిషి జీవనానికి ఆహారం మూలాధారం. భారతీయ సంస్కృతిలో “అన్నం పరబ్రహ్మ స్వరూపం” అని భావిస్తారు. అయితే నేడు మనం తింటున్న ఆహారం నిజంగా పోషకాహారమా? లేక నెమ్మదిగా శరీరాన్ని కృశింపజేసే విషమా? అనే ప్రశ్న ప్రతి కుటుంబాన్ని వెంటాడుతోంది. కల్తీలు, రసాయన అవశేషాలు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, అపరిశుభ్రత, ప్లాస్టిక్ కాలుష్యం వంటి సమస్యలు ఆహార భద్రతను అత్యంత కీలకమైన ప్రజారోగ్య అంశంగా మార్చేశాయి.*



ప్రతి సంవత్సరం జూన్ 7న నిర్వహించే ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం కేవలం ఒక అంతర్జాతీయ కార్యక్రమం కాదు. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారతదేశానికి ఇది ఒక హెచ్చరిక. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే సురక్షితమైన ఆహారమే మొదటి మెట్టు అని గుర్తు చేసే సందర్భం.

**కడుపు నిండితే సరిపోదు... ఆరోగ్యం కూడా నిలవాలి**

హరిత విప్లవం ద్వారా భారత్ ఆహార కొరతను అధిగమించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారుల్లో ఒకటిగా ఎదిగింది. కానీ ఎక్కువ ఆహారం పండించడంపై చూపిన శ్రద్ధ, నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడంపై చూపలేకపో యింది. నేడు రైతు పండించిన పంట నుంచి వినియోగదారుడి పళ్ళెం వరకు ప్రయాణించే ప్రతి దశలో భద్రతా లోపాలు కనిపిస్తున్నాయి. కేవలం కడుపు నింపే ఆహారం కాదు, ఆరోగ్యాన్ని కాపాడే ఆహారం అందించడం కూడా సమాజం ముందు ఉన్న బాధ్యత.

**నిశ్శబ్ద మహమ్మారిగా మారుతున్న యాంటీబయాటిక్స్**

మనం తినే చికెన్, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల్లో యాంటీబయాటిక్స్ అవశేషాలు పెరుగుతున్నాయన్న ఆందోళనలు వైద్య రంగాన్ని కలవరపెడుతున్నాయి. పశువులు, కోళ్లలో వేగంగా ఎదుగుదల కోసం లేదా వ్యాధులు నివారించడానికి అధికంగా యాంటీబయాటిక్స్ వాడటం సాధారణమైంది. దీని ఫలితంగా మనుషుల్లో “యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్” అనే ప్రమాదకర పరిస్థితి పెరుగుతోంది. అంటే భవిష్యత్తులో సాధారణ జ్వరానికి, ఇన్‌ఫెక్షన్‌కు ఇచ్చే మందులు కూడా పనిచేయని పరిస్థితి ఏర్పడవచ్చు. ప్రపంచ ఆరోగ్య నిపుణులు దీన్ని రాబోయే దశాబ్దాల్లో అతిపెద్ద ఆరోగ్య సంక్షోభాల్లో ఒకటిగా హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో పంటలపై విచక్షణారహితంగా వాడుతున్న కలుపు నాశకాలు, పురుగుమందులు కూడా ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి.

**ఐదు నిమిషాల్లో భోజనం... కానీ భద్రత ఎక్కడ?**

డిజిటల్ యుగంలో ఆహారపు అలవాట్లు వేగంగా మారుతున్నాయి. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలు లక్షలాది కుటుంబాల దైనందిన జీవితంలో భాగమయ్యాయి.కానీ మనం ఆర్డర్ చేస్తున్న ఆహారం ఏ వంటగదిలో తయారవుతోంది? అక్కడ పరిశుభ్రత ప్రమాణాలు ఎలా ఉన్నాయి? వాడుతున్న నూనెలు ఎన్ని సార్లు తిరిగి ఉపయోగిస్తున్నారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు చాలా సందర్భాల్లో ఉండవు. ప్రత్యేకించి కేవలం వంట కోసం మాత్రమే పనిచేసే క్లౌడ్ కిచెన్లపై సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

**ప్లాస్టిక్‌లో ప్యాక్ అవుతున్న ప్రమాదం**

మన దేశంలో వేడి ఆహారాన్ని నేరుగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో ప్యాక్ చేయడం సాధారణ దృశ్యం. వేడి తగలగానే ప్లాస్టిక్‌లోని కొన్ని రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. దీర్ఘకాలంలో ఇవి హార్మోన్ల అసమతుల్యత, సంతానోత్పత్తి సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లకు కూడా కారణమయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆహార భద్రత అంటే కేవలం కల్తీలు లేకపోవడం మాత్రమే కాదు; ఆహారం నిల్వ, రవాణా, ప్యాకేజింగ్ కూడా అంతే ముఖ్యమైన అంశాలు.

**వీధి ఆహారం – రుచికి తోడు ప్రమాదమా?**

భారతదేశంలో కోట్లాది మంది ప్రజలు రోజూ వీధి ఆహారంపై ఆధారపడుతున్నారు. అయితే పరిశుభ్రమైన నీరు, సరైన నిల్వ విధానాలు, శుభ్రత ప్రమాణాలు లేకపోవడం వల్ల అనేక అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయి. టైఫాయిడ్, కలరా, గ్యాస్ట్రో ఎంటరైటిస్ వంటి వ్యాధులకు కలుషిత ఆహారం, నీరే ప్రధాన కారణాలు. మరోవైపు సరైన శీతలీకరణ వ్యవస్థలు లేకపోవడంతో దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో గణనీయమైన భాగం వినియోగదారుల వరకు చేరకముందే పాడవుతోంది.

**పోషకాహారం ఉన్నా ప్రయోజనం లేకపోవచ్చు**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యానికి గురవుతున్నారు. భారతదేశంలో చిన్నారుల్లో పోషకాహార లోపానికి కేవలం ఆహార కొరత మాత్రమే కారణం కాదు. తరచూ వచ్చే విరేచనాలు, ఆహార సంబంధిత ఇన్‌ఫెక్షన్లు కూడా శరీరం పోషకాలను గ్రహించకుండా అడ్డుకుంటున్నాయి. అంటే సురక్షితం కాని ఆహారం, పోషకాహారాన్ని కూడా నిరుపయోగంగా మార్చేస్తోంది.

**నాలుగు స్తంభాలపై నిలవాల్సిన ఆహార భద్రత**

ఈ సమస్యకు పరిష్కారం ఒకే శాఖ లేదా ఒకే సంస్థ చేతిలో లేదు. ప్రభుత్వం, ఆహార నియంత్రణ సంస్థలు కఠిన తనిఖీలు, ఆధునిక ప్రయోగశాలలు, వేగవంతమైన శిక్షా విధానాలను అమలు చేయాలి. రైతాంగం, పశుసంవర్ధక రంగం రసాయనాలు, యాంటీబయాటిక్స్‌పై ఆధారపడే విధానాలను తగ్గించాలి. ఆన్‌లైన్ డెలివరీ సంస్థలు, వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. వినియోగదారులు కూడా ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు, గడువు తేదీలు పరిశీలించడం, వేడి ఆహారానికి ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలి.

**సురక్షిత ఆహారం:**
హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా

భారతదేశం ఆర్థికంగా ఎంత అభివృద్ధి చెందినా, ప్రజల ఆరోగ్యం క్షీణిస్తే ఆ అభివృద్ధికి అర్థం ఉండదు. కలుషిత ఆహారం వల్ల దేశ ఉత్పాదకత, వైద్య వ్యయం, మానవ వనరుల నాణ్యతపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆహార భద్రత అనేది ప్రయోగశాలల్లో జరిగే పరీక్షలకే పరిమితమైన అంశం కాదు. అది పొలంలో విత్తనం నాటిన క్షణం నుంచి మొదలై, పంట కోత, నిల్వ, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్, వంటగది మీదుగా మన పళ్ళెం వరకు సాగే నిరంతర బాధ్యత. ఈ ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా మనం గుర్తుంచుకోవాల్సిన ఒకే ఒక్క సత్యం.. సురక్షితమైన ఆహారం లేకుండా ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం కాదు. ఆరోగ్యవంతమైన సమాజం లేకుండా అభివృద్ధి చెందిన భారతదేశం అసాధ్యం. “సురక్షిత ఆహారం ప్రతి పౌరుడి హక్కు... దానిని కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత.”

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్
సెల్ 9010128884
Email:
ksreddy1409@gmail.com



## రేపటి ఉదయం.. ఎవరి కోసం?

ప్రపంచం నేడు అపూర్వమైన మార్పుల దశలో ప్రయాణిస్తోంది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ విప్లవం, పారిశ్రామిక విస్తరణ, గ్లోబల్ పెట్టుబడులు వంటి అంశాలు అభివృద్ధికి కొత్త నిర్వచనాలను సృష్టిస్తున్నాయి. ఒకవైపు సాంకేతికత మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతం చేస్తుండగా, మరోవైపు పెరుగుతున్న జీవన వ్యయం, ఉపాధి అస్థిరత, ఆర్థిక అసమాన తలు సామాన్య ప్రజల భవిష్యత్తుపై ఆందోళనలను పెంచుతున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు విడుదల చేస్తున్న నివేదికలు ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాల కొనుగోలు శక్తి తగ్గుతున్నదని, యువతలో ఉపాధి అవకాశాలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదని సూచిస్తున్నాయి. అభివృద్ధి ఫలాలు నిజంగా అందరికీ అందుతున్నాయా? లేక కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయా? అనే ప్రశ్న మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

**పెట్టుబడుల జోరు.. పంపిణీలో తేడాల బేరీజు**

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక విధానాలపై ప్రధానంగా రెండు దృక్పథాలు కనిపిస్తున్నాయి. మొదటి వర్గం ప్రకారం, భారీ పరిశ్రమలు, డిజిటల్ మౌలిక వసతులు, విదేశీ పెట్టుబడులు, సరళీకృత ఆర్థిక విధానాల ద్వారానే దేశాలు వేగంగా అభివృద్ధి చెందగలవు. సంపద సృష్టి పెరిగిన కొద్దీ దాని ప్రయోజనాలు క్రమంగా సమాజంలోని అన్ని వర్గాలకు చేరుతాయని వారు విశ్వసిస్తున్నారు. అయితే మరోవైపు సామాజిక విశ్లేషకులు, ఆర్థిక నిపుణులు, పౌర సమాజ ప్రతినిధులు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారి వాదన ప్రకారం సంపద సృష్టి జరుగుతున్నప్పటికీ, ఆ సంపద పంపిణీ సమానంగా జరగడం లేదు. ప్రపంచ అసమానతలపై వివిధ అధ్యయనాలు, నివేదికలు ప్రపంచ సంపదలో గణనీయమైన భాగం పరిమిత శాతం ప్రజల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని సూచిస్తున్నాయి. ఈ పరిస్థితి సామాజిక అసంతృప్తికి, అవకాశాల అసమానతకు, ఆర్థిక అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇరుపక్షాల వాదనల్లోనూ కొంత వాస్తవం ఉన్నందున, అభివృద్ధి, సామాజిక న్యాయం మధ్య సమతుల్యత సాధించడం ప్రభుత్వాల ముందున్న ప్రధాన సవాలుగా మారింది.

జీడీపీ అంకెలు.. దైనందిన బతుకుపోరాట వాస్తవాలు

బడ్జెట్ అంకెలు, జీడీపీ వృద్ధి శాతాలు, పెట్టుబడి గణాంకాలు తరచూ వార్తల్లో కనిపిస్తుంటాయి. కానీ వాటి వెనుక ఒక సాధారణ మనిషి జీవితం దాగి ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్యా వ్యయాలు, వైద్య ఖర్చులు, గృహ నిర్వహణ భారాలు మధ్యతరగతి, శ్రామిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. స్థిర ఆదాయం కలిగిన కుటుంబాలు తమ పొదుపులను క్రమంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అనేక కుటుంబాలు అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది. ముఖ్యంగా యువతలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ కొత్త అవకాశాలు పుడుతున్నప్పటికీ, సంప్రదాయ ఉద్యోగాలు మార్పులకు గురవుతున్నాయి. నైపుణ్యాల నవీకరణ అవసరం పెరుగుతోంది. ఈ మార్పులకు అనుగుణంగా అందరూ ప్రయాణించలేకపోతే సామాజిక అంతరాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. అందుకే అభివృద్ధిని కేవలం ఆర్థిక సూచికలతో కాకుండా, ప్రజల జీవన నాణ్యతతో కొలవాల్సిన అవసరం ఉంది.

**సంస్కరణల దిశ.. సామాజిక భద్రతకు అండగా**

ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే, సమస్యలకు పరిష్కారం ఏ ఒక్క వర్గాన్ని లేదా వ్యవస్థను తప్పుబట్టడంలో లేదు. సమగ్రమైన, సమతుల్యమైన విధానాల్లోనే ఉంది. పారిశ్రామిక వృద్ధి కొనసాగుతూనే, ఉపాధి అవకాశాల విస్తరణ, న్యాయమైన వేతనాలు, నాణ్యమైన విద్య, అందుబాటులో ఉండే వైద్య సేవలు, సామాజిక భద్రతా వ్యవస్థలు బలోపేతం కావాలి. ఆర్థిక విధానాలు కేవలం వృద్ధిని మాత్రమే కాకుండా, ఆ వృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా రూపొందించబడాలి. రాజ్యాంగం సూచించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం వంటి విలువలు విధాన నిర్ణయాల్లో ప్రతిఫలించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. అభివృద్ధి అనేది కొద్దిమంది విజయగాథగా కాకుండా, కోట్లాది ప్రజల జీవితాల్లో మార్పును తీసుకురాగల ప్రక్రియగా మారాలి.

**ఉదయించే సూర్యుడు.. సమసమాజ శ్రేయస్సు కోసం**

పరిశ్రమలు, విధాన నిర్ణేతలు, విద్యాసంస్థలు, పౌర సమాజం, మేధావులు, ప్రజలందరూ కలిసి నిర్మించే భవిష్యత్తులోనే ఆ సమాధానం దాగి ఉంది. నిజమైన అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదు, ప్రతి కుటుంబంలో ఆశ పెరగడం. ప్రతి యువకుడికి అవకాశం దక్కడం. ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం లభించడం. ప్రతి పౌరుడికి భద్రత, నమ్మకం, భవిష్యత్తుపై ఆశ కలగడం. చీకటిని చీల్చుకుంటూ వచ్చే రేపటి ఉదయం నిజంగా అందరి కోసం ఉదయించాలంటే, అభివృద్ధి, సమానత్వం ఒకే దారిలో నడవాలి. అప్పుడే సమాజం స్థిరత్వాన్ని, దేశం సుస్థిర పురోగతిని, ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవించగలుగుతారు.

ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170

## అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత బొల్లిముంత

బొల్లిముంత శివరామకృష్ణ (నవంబరు 27, 1920 – జూన్ 7, 2005) అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత, ఉపాధ్యాయుడు, హార్మోనిస్టు, నటుడు, గాయకుడు, కవి, కథారచయిత, నవలాకారుడు, బుర్రకథా, హరికథా రచయిత, జర్నలిస్టు, సినిమా రచయిత, అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు, రాజకీయ కార్యకర్త, నిబద్ధత గల కమ్యూనిస్టు నేత. తెలుగు సాహితీ లోకంలో ఆయన నిశ్శబ్ద విప్లవం, మార్క్సిస్టు గాంధీ అని గుర్తింపు పొందారు.

1920 నవంబరు 27వ తేదీన గుంటూరు జిల్లా వేమూరు మండలం, చదలవాడలో మంగమ్మ, అక్కయ్య దంపతులకు జన్మించిన శివ రామకృష్ణ ప్రాథమిక, మాధ్యమిక విద్య తమ స్వగ్రామంలో కొనసాగించి, గుంటూరులో హయ్యర్‌గ్రేడ్ శిక్షణ పూర్తి చేశారు. అక్కడ విద్యార్థి ఉద్యమంతో, ఆ తర్వాత చదలవాడలో ఉద్యోగంలో చేరిన ప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఆ రోజుల్లోనే ఆయన ‘దేశం ఏమయ్యేట్టు?’, ‘వ్యక్తి స్వాతంత్ర్యం’ వంటి కథలు రాసి ప్రచురించారు. సంస్కృతాన్ని, సంగీతాన్ని స్వయం కృషితో నేర్చుకున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేశారు. బొల్లిముంత 16వ ఏట రచించిన ఏటొడ్డు కథ చిత్రాంగి పత్రికలో అచ్చయ్యింది. అది ఆయన తొలిరచన. 1936లో మద్రాసు నుండి వెలువడే ‘చిత్రాంగి’ పత్రికలో తన తొలి కథ ‘ఏటొడ్డు’ ప్రచురించారు.

1945లో తన ఉపాధ్యాయ వృత్తిని వదలి వ్యవసాయ కార్మిక సంఘం లో చేరి చల్లపల్లి రాజాకి వ్యతిరేకం గా సాగిన భూపోరాటంలో పాల్గొ న్నారు. ఆ పోరాట అనుభవాల తోనే తొలి రాజకీయ నవల మృత్యుంజయులు రాశారు. నగారా అనే పత్రిక నడిపారు. బెంగాల్ కరవుపై బుర్రకథ రాశారు. ‘రైతుబిడ్డ’ హరికథ రాశారు.

1946లో తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైతే, సదరు పోరాటానికి తొలి అక్షర రూపంగా, ఆ పోరాటం వస్తువుగా 1947లో ‘మృత్యుంజయులు’ నవల అచ్చయింది. 1947 అక్టోబరు 25న విడుదల చేశారు. తెలంగాణ ప్రాంత స్థితిగతులను సహజంగా, యథాతథంగా చిత్రించిన ఆ నవల విశేష ఆదరణ పొందింది. నైజాం రాజ్యంలో నాటి పరిస్థితుల్ని, దేశముఖులు, పటేళ్ళ ఆగడాల్నీ: సామాన్య ప్రజలు ముఖ్యంగా గ్రామీణ రైతాంగ ప్రజానీకం అనుభవిస్తున్న కష్టాల్నీ, యువకుల్లో తలెత్తుతున్న తిరుగుబాటు ధోరణుల్నీ అక్షరీకరించి; ఇక్కడి ప్రజల్లో చైతన్యాన్నీ, బైటివారిలో సంఘీభావాన్ని రేకెత్తించి. ఉద్యమ దిశగా జనాన్ని సమాయత్తం చేయడం ఆ నవల రచనా నేపథ్యం. దేశంలో ఇతర ప్రాంతాల్లో రైతులు పంటలు పండించు కున్నందుకు శిస్తులు చెల్లిస్తే, తెలంగాణలో నాడు శిస్తులు కట్టడానికి మాత్రమే పంటలు పడించాల్సిన దుర్భర స్థితిని సహజంగా చిత్రించింది మృత్యుంజయులు నవల. పాలకుల నిరంకుశ పాలనను సహించ లేక, అనుదినం చస్తూ బతకడం కన్నా, భావి తరాల భవిష్యత్తు కోసం చావడానికి సైతం సిద్ధమై, పోరాటంలో నేలకొరిగిన వీరులే మృత్యుంజయులు. నవలలోని ముఖ్య పాత్రలన్నీ పోరాటంలో వీరమరణం పొందడం జరుగుతుంది.



తెలంగాణ పోరాట కాలంలో వెలువడిన తొలి నవలగా, ఒక చారిత్రక అవసర నేపథ్యంలో, ప్రజా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే నవలగా తెలుగు సాహిత్యంలో మృత్యుంజయులు నవల సుస్థిర స్థానం పొందింది. ఆ తర్వాత గంగినేని ‘ఎర్రజెండాలు’, వట్టికోట ‘ప్రజల మనిషి’, ‘గంగు’, మహీధర రామ్మోహనరావు ‘ఓనమాలు’, మృత్యు నీడల్లో’, తిరునగరి ‘సంగం’ వంటి నవలలు వెలువడ్డాయి.

బొల్లిముంత క్రమంగా ప్రజారంగాన్ని వదిలి 1960లో మద్రాసు సినిమా రంగంలోకి ప్రవేశించారు. ఆచార్య ఆత్రేయకు ఘోస్ట్ రైటర్‌గా కలిసి ఉంటే కలదు సుఖం, కలిమి లేములు మొదలైన అనేక చిత్రాలకు సంభాషణలు రాశారు. ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన వాగ్దానం చిత్రానికి సహరచయితగా తెరపైకెక్కారు. నాటి నుంచి బి. ఎస్. నారాయణ దర్శకత్వం వహించిన చిత్రాలన్నింటికీ బొల్లిముంత సంభాషణలు రచించారు. 1968లో విశాలాంధ్ర ప్రారంభించిన ప్రతిభ వారపత్రికకు సంపాదకుడయ్యారు. దర్శకుడు వి. మధుసూదనరావు చిత్రాలకు ఎన్నిటికో సంభాషణలు రాశారు. ఆయన రాసిన దాదాపు యాభై సినిమాల్లో మనుషులు మారాలి, ప్రజా నాయకుడు వంటి సీరియస్ సినిమాలేకాక శారద, కళ్యాణ మంటపం, మూగకు మాటొస్తే, విచిత్రబంధం వంటి సెంటిమెంట్ ప్రధానమైన చిత్రాలు కూడా ఉన్నాయి. నాటకాల్లో హార్మోనియం వాయించారు. స్త్రీ పాత్రలు ధరించారు. బొల్లిముంత ‘ప్రజాపక్షం’ మాసపత్రికకు సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరసం నిర్మాణంలో ఒకరు. నమ్మిన సిద్ధాంతాల పట్ల జీవిత పర్యంతం నిబద్ధత కలిగిన అభ్యుదయ మానవతావాది బొల్లిముంత జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యం తర తరాలకూ స్ఫూర్తిదాయకం. 2005 జూన్ 7న బొల్లిముంత ఈ లోకం విడి వెళ్ళారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్... 9440595494

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
08-8-2026

# విమలక్క సేవలు ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం



- కరీంనగర్‌లో జన్మదిన వేడుకలు..
- అనాథ వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ

**కరీంనగర్, ఆగస్టు 7(సింగిడి):** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) చైర్‌పర్సన్, తెలంగాణ ఉద్యమ గాయని విమలక్క జన్మదిన వేడుకలను తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో టఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు బొల్లం లింగమూర్తి, మాజీ కార్యదర్శి బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో విమలక్క తన ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమాన్ని విస్తృత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమె నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం విమలక్క ప్రజల్లోనే ఉంటూ పోరాటాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె ప్రజాసేవ మరింత కాలం కొనసాగాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లె నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న, ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గొడిశాల రమేష్ గౌడ్, కుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి.. ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని



**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):** చేనేత వృత్తి మన భారతీయ సంస్కృతికి, విశిష్ట సాంప్రదాయానికి ప్రతీక అని, చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి ఆర్థిక అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పేర్కొన్నారు. శుక్రవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా చేనేత సెల్ అధ్యక్షులు బండారి సదానందం అధ్యక్షతన 'అంతర్జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాజానికి చేనేత కార్మికులు అందిస్తున్న సేవలను కొనియాడుతూ వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... నేతన్నల శ్రమను, వారి నైపుణ్యాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా చేనేత వర్గాలకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు, తోడ్పాటు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ, గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):** పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, ఆరు డీఏల తోపాటు అనేక విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో జమ్మికుంట లోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి , టీపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి అవినాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించిఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ఆగస్టు 12, 13 తేదీలలో మండల కేంద్రాలలో , ఆగస్టు 19 వ తారీఖున జిల్లా కేంద్రంలో , ఆగస్టు 29 న ఇందిరా పార్కు లో ధర్నా చేస్తామని తెలిపారు. అప్పటికి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నించకపోతే అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్..

## వైన్స్‌లో చోరీ.. బైక్ దొంగతనం ఛేధించిన పోలీసులు

### మద్యం బాటిళ్లు, నగదు, కారు, బైక్ స్వాధీనం

**మహాముత్తారం, ఆగస్టు 7 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం పోలీసులు వైన్స్‌లో చోరీ, ద్విచక్ర వాహన దొంగతనం కేసును ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, యామన్‌పల్లిలోని తెలంగాణ వైన్స్‌లో చోరీ చేసినట్లు, అలాగే హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను దొంగిలించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ మండలం ముగ్దంపూర్ కు చెందిన భూతం ఆంజనేయులు, సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లకు చెందిన మహంకాళి కమల్, కరీంనగర్ మండలం హనుమాన్ నగర్ మండల పల్లికి చెందిన శివరాత్రి అభిలాష్, పెద్దపల్లి మండలం ఎలిగేడుకు చెందిన కవ్వంపల్లి అరుణ్ (17)లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 5 కేఎఫ్ లైట్ బీర్ బాటిళ్లు, 25 రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిళ్లు, రూ. 5,000 నగదు, చోరీకి వినియోగించిన స్విఫ్ట్ కారు , రెండు స్మార్ట్‌ఫోన్లు, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి, స్వాధీనం చేసుకున్న ఆస్తులతో పాటు కోర్టులో హాజరుపరిచేందుకు తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# సైదాపూర్--చిగురుమామిడి మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- మార్కెట్ యార్డుల ఆధునికీకరణ, ఆయిల్ పాం సాగు విస్తరణతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఆగస్టు 7(సింగిడి):** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక సదుపాయాలు, మహిళా సాధికారత, పశుసంవర్ధక రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో రూ. 2 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లిలో రూ. 1.56 కోట్లతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనం, ఓపెన్ షెడ్, ఆర్చి, బోర్‌వెల్, విద్యుద్దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే వెంకపల్లి మార్కెట్ యార్డులో రూ. 30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల గోదాం, నూతన మార్కెట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ. 30 లక్షలతో పశువైద్య ఉపకేంద్రం, రూ. 16 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణానికి, మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ఆధునికీకరణ చేపడుతున్నామని తెలిపారు. ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా ఉప మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రైతులు ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించిన మంత్రి, వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జలసిరి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్క నాటాలని కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు, సాగునీటి ప్రాజెక్టులు సహా మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

హర్ ఘర్ తిరంగా' విజయవంతం చేయాలి

పెన్షన్ నిబంధనల్లో మార్పులు చేయాలని ప్రభుత్వానికి బీజేపీ నేతల డిమాండ్



**కరీంనగర్, ఆగస్టు7(సింగిడి):** ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టనున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం, తిరంగా యాత్రలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మహాత్మానగర్‌లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కల్యాణ మండపంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆగస్టు 10 నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యే 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. అలాగే ఆగస్టు 12 నుంచి 14 వరకు స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల విగ్రహాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి, అన్ని మండలాల్లో తిరంగా ర్యాలీలు చేపట్టాలని సూచించారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో జాతీయ జెండాలు రెపరెపలాడేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ నిబంధనలు పేదలు, వృద్ధులు, వితంతువులకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని, వితంతు పెన్షన్‌కు వయోపరిమితిని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిబంధనలను సవరించకపోతే మండలవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కల్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వాడివేడీగా జమ్మికుంట మండల సర్వసభ్య సమావేశం

సమస్యలపై అధికారులను నిలదీసిన సర్పంచ్‌లు

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం వాడి వేడిగా జరిగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పలువురు సర్పంచులు వ్యవసాయ అధికారులు రుణమాఫీ విషయం గురించి చదువుతుండగా అందరికీ రుణమాఫీ కాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డి ఎ పి కి యూరియా కి లింకు పెట్టవద్దని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా యూరియా యాప్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ దీన్ని తీర్మానం చేయాలని కోరారు. అదేవిధంగా తనుగుల గుంపుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డాం కూలిపోయినప్పటికీ ఇప్పటికీ దానిని పూర్తి చేయకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే దానిని నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ ఏఈ అఖిలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. దీంతోపాటు వీణవంక మండలంలోని కల్వల ప్రాజెక్ట్ నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని దాని ద్వారా జమ్మికుంట మండలంలోని దాదాపు 7 వేల నుంచి 8 వేల ఎకరాల రైతులకు సంబంధించిన భూమి నీటి ఎద్దడి లేకుండా ఉండే ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని అంకుశావాలి చెరువు కట్టను మరమ్మత్తు చేయాలని సర్పంచ్ జక్క కిరణ్ గౌడ్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. జమ్మికుంట మండలంలో ఉన్న ఇరిగేషన్ కు సంబంధించిన సమస్యలపై పూర్తిస్థాయిలో నివేదికలు తయారుచేసి ఉన్నత అధికారులకు అందజేస్తామని ఏ ఈ అఖిల పేర్కొన్నారు. అదేవిధంగా తనుగుల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేక తరగతి గదులు వృధాగా ఉంటున్నాయని బడిబాట కార్యక్రమం చేపట్టినప్పటికీ విద్యార్థుల యొక్క సంఖ్య పెరగపోవడానికి కారణం ఏమిటని సర్పంచ్ కిరణ్ గౌడ్ మండల విద్యాధికారి హేమలతను ప్రశ్నించారు. ఉద్యానవన శాఖ అధికారుల వైఫల్యం మండలంలో కొట్టొచ్చినట్టు కనబడుతుందని సర్పంచులు పార్లపల్లి విజయ్ కందికట్ల మధుసూదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగులో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న కోరారు.

**రైతు సమస్యలను పరిష్కరించాలి..**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

సర్వసభ్య సమావేశం అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల సమస్యల పైన సర్పంచులు మాట్లాడడం జరిగిందని వాటి సమస్య పరిష్కారం కోసం అధికారులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సమస్యలు పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించకూడదని సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గడ్డం సుధాకర్ ఎంపీడీవో పద్మావతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్... మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

రాత్రి సమయంలో రోడ్లపై గుంతల పూడ్చివేత

అభినందిస్తున్న పట్టణ ప్రజలు



**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం తన కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధిలో పగలు రాత్రి తేడా లేకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు రహదారుల్లో గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారడంతో ఈ విషయాన్ని పట్టణ ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లడం తో సమయం కూడా చూడకుండా రాత్రి పూట తన సిబ్బందితో కలిసి రోడ్లపై ఉన్న గుంతలను కూల్చివేసి పట్టణ ప్రజల మన్ననలను పొందారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు తమకు సేవలు అందిస్తారని నమ్మి నన్ను గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన పరిధిలో ఉన్న అన్ని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధి తన లక్ష్యమని ప్రజా సంక్షేమం కోసం ఎంత దూరమైనా వెళ్తానని రాజకీయాలకు అతీతంగా తాను సేవలు అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే జమ్మికుంట మున్సిపాలిటీ అన్ని విభాగాల్లో మొదటి స్థానంలో నిలపడమే మా పాలకవర్గ లక్ష్యమని దానికి పట్టణ ప్రజల సహకరించి మున్సిపల్ సిబ్బందికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో సోలార్ పవర్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

- సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం
- నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు




**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి) :** కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శుక్రవారం నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే సహకార సంఘాల ద్వారా ఎంతో మంది రైతులకు సకాలంలో రుణాలు అందిస్తూ వారికి చేయూత నిస్తున్నామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం వల్ల సహకార సంఘాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అలాగే విద్యుత్తు ఖర్చు తగ్గించడం ద్వారా సంఘాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అంతేకాకుండా పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం వల్ల విద్యుత్ వ్యయం తగ్గుతుందని తద్వారా పర్యావరణ పరిరక్షణ ఉంటుందని సహకార సంఘాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం కమలాపూర్ పాలకవర్గం సీఈవో డైరెక్టర్లు రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ వజ్రాభరణాల ప్రదర్శన' ప్రారంభం

ఆగస్టు 23 వరకు ప్రత్యేక డిజైన్లు..

రూ. లక్షకు పైగా వజ్రాభరణాల కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం



**కరీంనగర్, ఆగస్టు 7(సింగిడి ):** కరీంనగర్‌లోని జోయాలుక్కాస్ ఆభరణాల ప్రదర్శనశాలలో ఆగస్టు 7 నుంచి 'బ్రిలియన్స్ వజ్రాభరణాల ప్రదర్శన' ప్రారంభమైంది. ఆగస్టు 23 వరకు కొనసాగే ఈ ప్రత్యేక ప్రదర్శనలో పెళ్లిళ్లు, వేడుకలు, నిత్య వినియోగానికి అనువైన అత్యాధునిక, సాంప్రదాయ వజ్రాభరణాల ప్రత్యేక నమూనాలను వినియోగదారుల కోసం అందుబాటులో ఉంచారు. జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, తెలంగాణ వినియోగదారుల కోసం అత్యుత్తమ నైపుణ్యం, సరికొత్త రూపకల్పనతో రూపొందించిన వజ్రాభరణాలను ఈ ప్రదర్శన ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అందం, నాణ్యత, ప్రత్యేకతకు ప్రతీకగా నిలిచే డిజైన్లు ఈ ప్రదర్శనలో ఆకర్షణగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రదర్శన సందర్భంగా రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారునికి ఉచిత బంగారు నాణెం అందజేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. పరిమిత కాలం పాటు మాత్రమే నిర్వహించే ఈ ప్రదర్శనను సందర్శించి ప్రత్యేక వజ్రాభరణాల సేకరణను వీక్షించాలని నిర్వాహకులు ఆహ్వానించారు.

# మందకృష్ణ మాదిగ కృషివల్లే ఆరోగ్యశ్రీ పథకం

ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి తునికి వసంత్

ఘనంగా ఆరోగ్యశ్రీ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ఏర్పడిన ఆరోగ్యశ్రీ దినోత్సవాన్ని జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల ఇన్చార్జి తునికి వసంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా సమాజంలోని అన్ని వర్గాల సమస్యల పట్ల పోరాటం చేస్తూ అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు . దీనిలో భాగంగా నిరుపేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య సేవలు అందించే ఆరోగ్యశ్రీ పథకాన్ని 2004లో ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పైన పోరాటం చేసి సాధించారని గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ఏర్పడిన విజయాలు ఈనాడు ప్రతి ఇంటిలో కనిపిస్తాయని వసంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మారేపల్లి శ్రీనివాస్ హుజురాబాద్ మండల ఇంచార్జ్ ఎర్ర ఆదిత్య, కనగర్తి సర్పంచ్ రామంచ సంపత్ , ముంజల రాజేష్ గౌడ్, దొడ్డ అనిల్, రామంచ రాజు, రాచపల్లి సమ్మయ్య జీడి మోహన్, రాచపల్లి వంశీ, ఎర్ర జస్వంత్ సాయి, పూరెళ్ల రాహుల్ , తౌడం దిలీప్ పాల్గొన్నారు.

# సురక్ష... పేదరోగులకు రక్ష

## ఏడో వసంతంలోకి 'సురక్ష'

- పేదలకు తక్కువ ఖర్చులో మెరుగైన వైద్యం
- 24/7 అందుబాటులో వైద్య సేవలు
- సేవే లక్ష్యంగా డాక్టర్ తిరుపతి-- స్వర్ణలత దంపతులు
- గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు చేరువ

హుజూరాబాద్ నియోజకవర్గంతో పాటు జమ్మికుంట పట్టణం, పరిసర ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చులో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన 'సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి' ఆరేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ఏడో వసంతంలోకి అడుగుపెట్టింది. 2020 ఆగస్టు 7న ప్రారంభమైన ఆస్పత్రి పేద, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో వైద్యం అందిస్తూ స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆస్పత్రి ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

– జమ్మికుంట, ఆగస్టు 7 (సింగిడి):




### ప్రజలకు 'సురక్ష' వైద్యం

సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కె.తిరుపతి, ఆయన జీవిత భాగస్వామి డాక్టర్ కె.స్వర్ణలత వైద్య వృత్తిని సేవాభావంతో కొనసాగిస్తున్నారు. వేళాపాళా అనే తేడా లేకుండా అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యం అందిస్తూ 24 గంటలూ అందుబాటులో ఉంటు న్నారు. జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ అయిన డాక్టర్ కె.తిరుపతి ఎంబీబీఎస్ (కేఎంసీ), డీఎన్‌బీ జనరల్ మెడిసిన్ పూర్తి చేశారు. డాక్టర్ కె.స్వర్ణలత ఎంబీబీఎస్ (కేఎంసీ), ఎంఎస్ అబ్‌స్టెట్రిక్స్, ఎఫ్ఎంఏఎస్, డీఆర్ఎం (జర్మనీ) అర్హతలతో స్త్రీ వైద్య, సంతానలేమి నిపుణురాలిగా, ల్యాపరోస్కోపిక్ సర్జన్‌గా సేవలందిస్తున్నారు. రోగి ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి వ్యాధి నిర్ధారణ, అందించాల్సిన చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కుటుంబ సభ్యులకు వివరంగా తెలియజేయడం ఇక్కడి వైద్య విధానంలో భాగంగా కొనసాగుతోంది. చికిత్సపై రోగులు, వారి కుటుంబ సభ్యుల్లో ఉండే సందేహాలను నివృత్తి చేస్తూ వారిలో మనోధైర్యం నింపేందుకు వైద్యులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆస్పత్రిలో వివిధ వైద్య సదుపాయాలతో పాటు పలు రకాల ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. వృత్తిపరమైన నైపుణ్యం, అంకిత భావంతో పాటు వైద్యరంగంలో వస్తున్న ఆధునిక విధానాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ సేవలను మెరుగు పరుచు కుంటున్నారని ఆస్పత్రిలో చికిత్స పొందిన పలువురు పేర్కొంటున్నారు.

### వైద్యంతో పాటు సామాజిక సేవ





ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హుజూరాబాద్--జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడిగా డాక్టర్ కె.తిరుపతి వైద్య సేవలతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అవుతున్నారు. ప్రజారోగ్యం, వ్యాధుల నివారణ, ఆరోగ్య పరిరక్షణపై సందర్భానుసారంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'వైద్యం వృత్తి మాత్రమే కాదు.. సేవ కూడా' అనే భావనతో ముందుకు సాగుతున్న తిరుపతి--స్వర్ణలత దంపతులు ఆర్థికంగా వెనుకబడిన వారికి అందుబాటులో వైద్యం అందించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆరేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ఏడో వసంతంలోకి అడుగు పెట్టిన 'సురక్ష' ఆస్పత్రి మరింతకాలం ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

### గ్రామీణ ప్రజల కోసం వైద్య శిబిరాలు



ఆస్పత్రికే వైద్య సేవలను పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువ చేసేందుకు డాక్టర్ తిరుపతి--స్వర్ణలత దంపతులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై డాక్టర్ స్వర్ణలత ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మహిళలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలతో పాటు సంతానలేమితో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం..





- నేరాల నియంత్రణలో రాజీలేని పోలీసింగ్
- పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యం
- సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు
- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 7 (సింగిడి):** ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల నియంత్రణలో ఎలాంటి రాజీ ఉండబోదని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, శాస్త్రీయ దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో కేసులను సకాలంలో నమోదు చేసి, దర్యాప్తు పురోగతిని నిరంతరం నవీకరిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై గ్రామ స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి రవాణా, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు ప్రజలతో మమేకమై ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్ కేసులు, వారెంట్లు, పిటిషన్ల పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షుడిగా శివప్రసాద్



**జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 7 (సింగిడి):** సమాచార హక్కు చట్టం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా మార్కపురి శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన నేషనల్ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తోట సురేష్, జిల్లా కన్వీనర్ కాసాని దేవేందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిస్వార్థంగా నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే భూపాలపల్లి మండలంలో కమిటీలను బలోపేతం చేసి, సంస్థను గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని మార్కపురి శివప్రసాద్ స్పష్టం చేశారు.


## భూ రీ సర్వే ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 7 (సింగిడి):** భూ– రీ సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీ –సర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామ శివారు భూములు, గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ భూములు, రైతుల పట్టా భూములు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే పురోగతిని పరిశీలించారు. అత్యాధునిక శాటిలైట్ రోవర్ సాంకేతికతతో గ్రామంలోని ప్రతి భూమిని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీ–సర్వే చేస్తున్నామని కలెక్టర్ రైతులతో తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ ( ఎల్ పి ఎన్) కేటాయించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీ–సర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామంలోని రైతులందరూ ఈ సర్వేను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలు, ఆధారాలతో సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే పరిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ స్వప్న, ఉప సర్పంచ్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, గ్రామ రైతులు ఉన్నారు.

## వరంగల్ జిల్లా పారిశ్రామిక ప్రగతిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**హన్మకొండ, ఆగస్టు 7 (సింగిడి):** వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. పీఎం గతిశక్తి, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్, ఇతర కేంద్ర పథకాల కింద వరంగల్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఉందా? ఉంటే ఏయే ప్రాజెక్టులు మంజూరయ్యాయి? వాటి ద్వారా జిల్లాకు ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ జిల్లాలో కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు సుమారు రూ 7,843 కోట్ల వ్యయంతో 447 కిలో మీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, రూ 6,133 కోట్ల వ్యయంతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అలాగే పీఎం మిత్ర పథకం కింద 1,327 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న బ్రౌన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్‌కు సుమారు రూ 1,696 కోట్ల వ్యయం కేటాయించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధికి సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న ప్రాజెక్టులపై స్పష్టత కోరినట్లు ఆమె వెల్లడించారు. రైల్వే, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధిఅవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఎంపీ తెలిపారు. అలాగే వరంగల్‌కు మంజూరైన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా కేంద్రంపై నిరంతరం ఒత్తిడితీసుకువస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని ఎంపీ కావ్య పేర్కొన్నారు.


## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య



**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 7 (సింగిడి):** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మఠంపల్లి సెక్టర్--4లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏసు మల్ల వీరలక్ష్మి--పాపయ్య పాల్గొని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించి శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు, సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని, అనంతరం పౌష్టికాహారాన్ని కూడా సరైన సమయంలో అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషణతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణ, రాములమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, వీరజాణికి, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## ఆర్టీసీ డ్రైవర్లుగా త్రిపురవరం యువకులు ఎంపిక



**కోదాడ, ఆగస్టు 7 (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి ఎస్ ఆర్టి సి)లో డ్రైవర్లుగా అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తుది ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన తిరుమల శ్రీకాంత్, చిట్యాల గురుమూర్తి, బత్తుల కరుణాకర్ రాష్ట్రస్థాయి ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబర్చి ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగాలను సాధించారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో త్రిపురవరం గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. వారి కృషి, పట్టుదలను గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ యువతకు వీరు ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపికైన యువకులకు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమాలకు పాల్పడిన ఎస్ఓలపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టం కార్యకర్త రామకృష్ణ
- జిల్లా విద్యాశాఖధికారికి ఫిర్యాదు



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 7 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నా కేజీబీవీ పాఠశాలల్లో మిగిలిన బడ్జెట్ లో అక్రమాలకు పాల్పడిన స్పెషల్ ఆఫీసర్స్(ఎస్ఓ)ల పై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త కుసుమ రామకృష్ణ కోరారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేజీబివి పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఇదే అదునుగా భావించి కేజీబీవీ ఎస్ఓలు అప్పటి ఫైనాన్సియల్ అకౌటింగ్ ఆఫీసర్ తో కుమ్మకై వివిధ రకాల బిల్లులు పెట్టారని తెలిపారు. అట్టి బిల్లులకీ సంబందిచిన పిపిఏలు వారి బంధువులు, వారికి తెలిసిన వారిపై, పాఠశాల అకౌంటెంట్ పై బిల్లులు చేసి లక్షలాది రూపాయలు తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. కేజీబీవీలో అన్ స్పెంట్ బడ్జెట్ పై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా సమాచారం అందిచడంలో తప్పుదారి పట్టించారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై తనకు ఉన్న అవగాహనతో పూర్తి సమాచారం తీసుకోగా లక్షలాది రూపాయల అక్రమాలు బయటకు వచ్చాయని రామకృష్ణ తెలిపారు. పాఠశాలకు సంబందించిన బీరువాలు, టేబుల్స్, ఛైర్స్ వివిధ రకాల వస్తువులు మన జిల్లాలో అందుబాటులో ఉన్నప్పటికీ మన జిల్లా కేజీబీవీ ఎస్ఓలు హైదరాబాద్ లో ఉన్నా షాప్ ల వారితో ఒప్పందం కుదుర్చుకొని ఎక్కువ ధరలకు నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేసి షాప్ వారి పేరు మీద పిపిఏలు చేసి వారి వద్ద నుండి కమిషన్స్ తీసుకున్నారని రామకృష్ణ ఆరోపించారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి కేజీబీవీ ఎస్ఓల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డీఈఓకి విజ్ఞప్తి చేసినట్లు రామకృష్ణ తెలిపారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 7 (సింగిడి):** మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దామని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ లోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో సంక్షేమ,పోలీస్,ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ మెగా ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్య మాలు, డిజిటల్ , డ్రగ్స్, మద్యం, సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు. ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీనికి వ్యవస్థతో పాటు, ప్రతిఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు. యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుం దని తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం ప్రభావిత మవుతాయని అన్నారు. ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తునదని అన్నారు. ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, డ్రగ్స్ తీసుకొమ్మని బలవంత పెట్టినా, అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు. ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు. గత మే లో జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి దాన్ని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని ,అలాగే ఎన్ జికళాశాల ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి విభాగాలను ఆయన అభినందించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు పోలీస్ సూపరింటీండెంట్ రమేష్ విద్యార్థులచే "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, బ్రహ్మకు మారి రాజయోగి ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ నగేష్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, శ్రీధర్, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కుమారి మోనిక, ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ సిహెచ్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు, వెంకట్ రెడ్డి, అనిల్ కుమార్ ఉన్నారు.

# బుద్ధవనం కూడలి తొలగింపుపై ఉద్రిక్తత..

బీఆర్ఎస్, దళిత సంఘాల ధర్నా



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 7 (సింగిడి):** నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న బుద్ధవనం కూడలి వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హయాంలో ప్రధాన రహదారుల విస్తరణలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలతో పాటు బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి బుద్ధవనాన్ని అభివృద్ధి చేశారు. పూల తోటలు, అలంకరణలు, విద్యుత్ దీపాలు, కృత్రిమ జలపాతంతో ఈ ప్రాంతం నగరంలోని ఆకర్షణీయమైన ప్రదేశంగా మారి సెలవు రోజుల్లో కుటుంబాలతో వచ్చిన ప్రజలు సందర్శించేవారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కాంట్రాక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించి కూడలిని తొలగించే ప్రయత్నం చేయడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు అడ్డుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, స్థానిక మంత్రి తమ అనుచరుల భూములకు అనుకూలంగా రింగ్ రోడ్డు పేరుతో నగరంలోని పలువురు ప్లాట్ల యజమానులకు నష్టం కలిగే విధంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎలాంటి నష్టం జరిగినా సహించబోమని హెచ్చరించారు. వెంటనే తొలగించిన శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని, ధ్వంసమైన బేస్‌మెంట్‌ను యథాతథంగా పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలీసులు అధికారులతో చర్చించి కాంట్రాక్టర్ ద్వారా తొలగించిన శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయించారు. ధ్వంసమైన బేస్‌మెంట్‌ను కూడా కాంక్రీటుతో పునర్నిర్మించారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జ వెంకటయ్య, పెరిక కరణ్ జయరాజ్, సీపీఎం నాయకుడు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ నాయకుడు బకరం శ్రీనివాస్, బీసీ సంఘం నాయకుడు అయితగోని జనార్దన్, మాజీ కౌన్సిలర్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, బీపంగి యాదయ్య, కదారి యాదయ్య, బొజ్జ దేవయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అలసట, నీరసాన్ని చిటికెలో

# తరిమికొట్టే జామకాయ పచ్చడి..

ఒక్క ముద్ద తింటే చాలు

మనకి జామకాయ పండుగానే తెలుసు కానీ దీనితో పచ్చడి కూడా చేస్తారు ఇది చాలా మందికి తెలియదు. జామకాయతో రోటి పచ్చడి ఎలా చేస్తారా అని సందేహిస్తున్నారా? కేవలం కూరగాయలతోనే కాకుండా పండ్లతో కూడా పచ్చళ్లు చేస్తారు. ఇది మీరు ఒక్కసారి తింటే అస్సలు వదిలిపెట్టరు అంత రుచిగా ఉంటుంది మళ్ళీ మళ్ళీ తింటూనే ఉంటారు.





**కావాల్సిన పదార్థాలు:** నాలుగు పచ్చి జామకాయలు, 4టేబుల్ స్పూన్లు నూనె, ఒక కప్పు వేయించిన పల్లీలు, 100 గ్రాముల పచ్చిమిర్చి, నిమ్మకాయ సైజంత చింతపండు, రుచికి తగినంత ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ ఆవాలు, ఇంకా శనగపప్పు, నాలుగు ఎండుమిర్చి 5, 5 వెల్లుల్లి రెబ్బలు, ఇంకా నాలుగు కరివేపాకు, ఇంకా రుచికి సరిపడా పసుపు, ఇంకా కొత్తిమీరను కూడా తీసుకోవాలి.

**జామకాయ పచ్చడి తయారీ విధానం :** వేయించిన పల్లీలు, అలాగే మగ్గించిన పచ్చిమిర్చిని కూడా దీనిలో వేసి మిక్సీ గ్రైండ్ చేసి.. ఉప్పు కూడా వేసి దానిని బాగా మిక్స్ అయ్యేలా పట్టుకోవాలి. ఆ తర్వాత జామకాయ ముక్కలు, కొత్తిమీరను కూడా వేసుకుని పేస్ట్ లాగా పట్టుకోవాలి. మరి పేస్ట్ లాగా కాకుండా కచ్చా పచ్చాగా దంచుకోవాలి. పోపు కోసం పాన్‌లో ఆయిల్ వేసి అది వేడయ్యాక పోపు గింజలు వేసి ఆవాలు , జీలకర్ర కూడా వేసి వేయించాలి. ఇక ఇప్పుడు నాలుగు ఎండుమిర్చి, వెల్లుల్లి రెబ్బలు కూడా దీనిలో వైపు మాడి చేసుకోవాలి. చివరలో పసుపు వేసి దానిని బాగా మిక్స్ అయ్యేలా కలుపు కుని ఈ పచ్చడిలో మీద పోయాలి. వేడి వేడి జామకాయ పచ్చడి సిద్ధం.



**జామకాయ పచ్చడి తయారీ విధానం:** ముందుగా జామకాయలను కడిగి చిన్న ముక్కలుగా చేసుకుని ఒక ప్లేట్‌లో పెట్టుకోవాలి. ఇంకో గిన్నెలో చింతను నీళ్లలో నానబెట్టాలి. అదేవిధంగా స్టవ్ ను వెలిగించి పొయ్యి మీద పెట్టి దానిలో రెండు టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి, పల్లీలను కూడా వేయించాలి. అదే విధంగా పచ్చి మిర్చి బాగా వేయించాలి.

పైల్స్ తో బాధపడేవారికి

# ఇది దివ్య ఔషధం..!

**ఈ కాడల కూర తింటే, లేచి పరుగులు పెడతారు!**

**ఉల్లికాడలు గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంకా దీనిని తింటే మలబద్ధకం, పైల్స్ సమస్యలు కూడా తగ్గుతాయి. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరిచి, పైల్స్ సమస్యను త్వరగా తగ్గేలా చేస్తాయి. ఇంకా తింటే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇంకా ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడి మనకి అధిక శక్తిని ఇస్తుంది.**




**కావలసిన పదార్థాలు:** మూడు కప్పుల ఉల్లికాడలను తరిమి పెట్టుకోవాలి. రెండు ఉల్లిపాయలు, మూడు టమోటాలు, 50 గ్రాముల పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒక టేబుల్ స్పూన్ మసాలా పొడి, ఒక టేబుల్ స్పూన్ కారం, రుచికి సరిపడా ఉప్పు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ నూనెను తీసుకోవాలి పోపులోకి ఆవాలు, కొద్దిగా జీలకర్రను తీసుకోవాలి.

**ఉల్లికాడలు తయారీ విధానం :** ముందుగా పోపును సిద్ధం చేసుకోవాలి. గ్యాస్ పొయ్యి వెలిగించి కూర చేసుకునే పాన్ పెట్టి దానిలో కొద్దిగా నూనె వేసి అది వేడి అయిన తర్వాత దానిలో, ఒక కప్పు ఉల్లిపాయ ముక్కలు, కట్ చేసిన పచ్చిమిర్చిని కూడా వేసుకోవాలి. ఇంకా దీనిలో కొద్దిగా కారం ఎక్కువగా వేసుకోవాలి. అలాగే నాలుగు కరివేపాకు ఆకులు తీసుకుని బాగా వేయించాలి.

అయితే, ఈ మిశ్రమంలో ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి అది పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించి దానిలో టమోటా ముక్కలు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఇంకా దీనిలో రుచికి సరిపడా ఉప్పును కూడా వేసి మెత్తగా అయ్యే వరకు ఉంచాలి . కొద్ది సేపటి తర్వాత దీనిలో సన్నగా కట్ చేసి పెట్టుకున్న ఉల్లికాడలను కూడా దీనిలో వేసి కనీసం 10 నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి.

**చివర్లో కొత్తిమీరను వేసుకోవాలి :** రెండు టేబుల్ స్పూన్స్ కారం కూడా వేసి మీడియం మంట మీద ఉడికించుకోవాలి. అయితే, వీటిని మెల్లి మెల్లిగా కలుపుకుంటూ మూత పెట్టి 10 నిమిషాల పాటు బాగా ఉడికించాలి. దించే ముందు చివర్లో అర కట్ట కొత్తిమీరను కూడా వేసి కూరతో మంచిగా మిక్స్ అయ్యేలా దీనిని కలుపుకోవాలి. కాడలు ఉడికే వరకు స్టవ్ మీదే ఉడికించాలి.



రోజూ నిమ్మకాయ నీళ్లు తాగితే...

# బరువు తగ్గుతారా..?

నిమ్మకాయ.. విటమిన్-సికి కేరాఫ్ అడ్రస్. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సిట్రిక్ యాసిడ్ శరీరానికి మేలు చేస్తాయనేది వంద శాతం నిజం. శరీరానికి అవసరమైన కొన్ని మైక్రో న్యూట్రియెంట్స్ దీని ద్వారా అందుతాయి. ముఖ్యంగా రోజూ సరిగ్గా నీళ్లు తాగని వారికి, నిమ్మరసం ఒక బూస్టర్‌లా పనిచేస్తుంది. బాడీని డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది.





నిమ్మకాయలోని ఆమ్ల గుణాలు పొట్టలోని జీర్ణరసాలను ఉత్తేజపరుస్తాయి. దీనివల్ల ఆహారం సులభంగా అరిగి.. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ మూత్రంలో ఉండే ఖనిజాలను కరిగించడానికి సహాయపడుతుంది. దీనివల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం తగ్గుతుందని వైద్య పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని తాజాగా ఉంచుతాయి.

**బరువు తగ్గడం:**
చాలామంది నిమ్మరసం తాగితే ఫ్యాట్ కరిగిపోతుందని అనుకుంటారు. కానీ నిజానికి, చక్కెరతో కూడిన కూల్ డ్రింక్స్ లేదా ఆర్టిఫిషియల్ జ్యూస్‌ల స్థానంలో నిమ్మరసాన్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకోవడం వల్ల.. శరీరంలోకి క్యాలరీల లభ్యత తగ్గి, బరువు తగ్గడానికి పరోక్షంగా సాయపడుతుందే తప్ప.. నిమ్మరసం ఫ్యాట్‌ను నేరుగా కరిగించలేదు.

**సైడ్ ఎఫెక్ట్స్:**
ఏదైనా మితిమీరితే ప్రమాదమే. నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల కొన్ని తీవ్రమైన నష్టాలు ఉన్నాయి. నిమ్మకాయలో యాసిడ్ కంటెంట్ ఎక్కువ. రోజూ ఎక్కువగా నిమ్మరసం తాగడం వల్ల దంతాల పైపొర అరిగిపోతుంది. ఫలితంగా దంతాల సెన్సిటివిటీ పెరిగి.. చల్లని లేదా వేడి పదార్థాలు తిన్నప్పుడు పళ్లు జివ్వుమంటాయి. గ్యాస్ట్రిక్ లేదా +జు=ణ సమస్యలతో బాధపడేవారు పరగడుపున స్ట్రాంగ్ నిమ్మరసం తాగితే.. కడుపులో మంట, అసౌకర్యం మరింత ఎక్కువవుతాయి. సిట్రస్ ఫలాలు పడని కొందరిలో చర్మంపై దద్దుర్లు, దురద వంటి అలర్జిక్ రియాక్షన్స్ రావచ్చు.

**సరైన పద్ధతి ఏంటి...**

నిమ్మరసం వల్ల నష్టాలు జరగకుండా, పూర్తి లాభాలు పొందాలంటే ఆరోగ్య నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. ఒక గ్లాసు నీటిలో అర చెక్క నిమ్మరసం మాత్రమే పిండుకోవాలి. అంతకంటే ఎక్కువ వాడకూడదు. నిమ్మరసం నేరుగా దంతాలకు తగలకుండా స్ట్రా ద్వారా తాగడం వల్ల దంతాల ఎనామెల్‌ను కాపాడుకోవచ్చు. నిమ్మరసం తాగిన వెంటనే సాదా నీటితో నోటిని బాగా పుక్కిలించి ఉమ్మేయాలి. నిమ్మరసాన్ని కేవలం ఒక ఫ్యాట్ బర్నర్‌గా చూడటం తప్పు. సరైన సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం ఉన్నప్పుడే ఇది ఒక మంచి హెల్త్ సప్లిమెంట్‌గా ఉపయోగపడుతుంది.

# దుమ్ము లేస్తున్న రహదారి.. పట్టించుకునే వారేరి?

ఏళ్ల తరబడి పనుల్లో జాప్యం

దుమ్ముకొట్టుకుపోతున్న వాహనదారులు

**వెల్గటూర్, (సింగిడి):** వెల్గటూర్ మండల కేంద్రంలోని పెద్ద వాగుపై నిర్మించిన నూతన బ్రిడ్జి వద్ద ప్రయాణమంటే నరకానికి దగ్గరి దారి అని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఆ రోడ్డుపై ప్రయాణమంటే దుమ్ము,ధూళితో సహవాసమనే చెప్పాలి.కాళేశ్వరం లింక్ 2లో భాగంగా పెద్దవాగుపై నూతన బ్రిడ్జిలు ఏర్పాటు చేసిన అధికారులు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని గాలికొదిలేసారు. ఇరువైపులా వంద మీటర్ల మేర రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు తరచుగా ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా పాదచారులు,ద్విచక్ర వాహన దారులు కళ్ళల్లో దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కళ్ళల్లో దుమ్ముతో నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్మూ ధూళి భారీగా ఎగిసిపడుతూ కళ్ళల్లో పడడమే కాకుండా సమీప ప్రాంతంలోని ఇండ్లు దుమ్ముతో నిండిపోతున్నాయి. దుమ్మూ ధూళి ఎగసి పడకుండా నీళ్ళు చల్లుతున్న ప్రక్రియ మొక్కుబడిగా మాత్రమే సాగుతుంది. వర్షమొస్తే బురద ఎండొస్తే దుమ్ముతో నిత్యం నరకం చూస్తున్నామని వాహనదారులు, సమీప ప్రాంత కుటుంబాలు గగ్గోలు పెడుతున్నారు.ఏళ్ల గడుస్తున్నా కూడా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అడుగులు పడకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా చర్యలు చేపట్టే తమకు ఉపశమనం కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.



భారత్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుకు

## ఎయిర్‌ట్రంక్ భారీ పెట్టుబడి



బ్లాక్ స్టోన్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు చెందిన ఎయిర్‌ట్రంక్ సంస్థ భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీ పెట్టుబడిని ప్రకటించింది. భారత్‌లో డేటా సెంటర్ల ఏర్పాటు కోసం 30 బిలియన్ డాలర్లు (సుమారు రూ.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. 2030 నాటికి 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను అభివృద్ధి చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

**పాలిమర్ కరెన్సీ నోట్లు..**
ఆర్‌బీఐ కీలక ప్రకటన ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్ ఖుదా భారత్ పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ వంటి అంశాల్లో ఇలాంటి పెట్టుబడులు భారత్‌ను గ్లోబల్ హబ్‌గా నిలుపుతా యని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ పవర్‌హౌస్‌గా మార్చాలనే ప్రధాని విజన్‌కు ఈ పెట్టుబడి మద్దతుగా నిలుస్తుందని రాబిన్ ఖుదా పేర్కొన్నారు. ఈ పెట్టుబడి వల్ల స్థానికంగా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. రచయితలు, పోర్టల్లు, పవర్ నెట్‌వర్కులు ఏవిధంగా దేశ ఆర్థిక వృద్ధికి అవసరమో.. డిజిటల్ మౌలికవసతులు కూడా అంతే అవసరమని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది.

2025-26లో

## జీడీపీ వృద్ధి 7.7 శాతం



భారత్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 7.7 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7.1 శాతంగా ఉంది. జనవరి- మార్చి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు చేసింది. ఈ మేరకు స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ గణాంకాలను శుక్రవారం వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిర ధరల వద్ద జీడీపీ రూ.229.89 లక్షల కోట్లుగా ఉండగా.. 2025-26 సంవత్సరంలో రూ.323.12 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. ప్రస్తుత ధరల వద్ద జీడీపీ 2024-25లో రూ. 318.07 లక్షల కోట్లు ఉండగా.. 2025-26లో అది రూ.346.36 లక్షల కోట్లకు చేరుకున్నట్లు పేర్కొంది.

పాలిమర్ కరెన్సీ నోట్లు..

## ఆర్‌బీఐ కీలక ప్రకటన




పాలిమర్ కరెన్సీ నోట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన చేసింది. ఈ నోట్లను చలామణిలోకి తెచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. అయితే ఈ ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెప్పారు.కాగితపు కరెన్సీకి ఉన్న గిరాకీ నేపథ్యంలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ముద్రించాలన్న ఆలోచనను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పదేళ్ల క్రితమే ప్రతిపాదించింది. కాగితపు కరెన్సీని ముద్రించడానికి అయ్యే వ్యయం, నోట్లు చేతులు మారే



క్రమంలో అవి పాడైపోవడం వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని అప్పట్లో ఆర్‌బీఐ ఆ ప్రతిపాదన చేసింది. దేశవ్యాప్తంగా ట్రయల్ పద్ధతిలో రూ.10 విలువైన ఒక బిలియన్ ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ సమయంలో పార్లమెంట్‌కు కేంద్రం తెలియజేసింది. అందుకు కొచ్చి, మైసూర్, జైపూర్, శిమ్లా నగరాలను ఎంచుకుంది. అయితే సాంకేతిక, కార్యాచరణ సమస్యల కారణంగా ఆ ఆలోచన కార్యరూపం దాల్చలేదు. మరోవైపు.. మార్కెట్‌లో నకిలీ నోట్ల చలామణి స్వల్పంగా పెరగడంతో, వాటిని అరికట్టేందుకు, నోట్ల మన్నికను పెంచేందుకు ఆర్‌బీఐ నోట్లలో కొత్త సెక్యూరిటీ ఫీచర్లతో పాటు, వార్నిష్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల వెల్లడైన వార్షిక నివేదికలో ఆర్‌బీఐ ఈ విషయాన్ని ప్రస్తావించింది. పలుచని, రక్షిత అల్ట్రా వయొలెట్ క్యూర్డ్ వార్నిష్ పూత పూసిన కాగితపు నోట్లనే వార్నిష్ కరెన్సీగా పిలుస్తారు. తొలుత రూ.100 నోట్లు నోట్లను ముద్రించేందుకు అవకాశమున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. సాధారణ నోట్లతో పోలిస్తే, ఇవి 2-3 రెట్లు అధిక కాలం మన్నుతాయన్నది అంచనా.

వరుసగా మూడోసారి..

# ఆర్‌బీఐ వడ్డీ రేట్లలో మార్పుల్లేవ్

**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.**

ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్ల కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.



ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలకాంశాలివే.. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకునే సత్తాతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షపాతం సాధారణం కన్నా తక్కువ ఉండటం కూడా ప్రభావం చూపించనుంది. అయితే, ఆహార నిల్వలు సరిపడా ఉండటం ఊరటనిచ్చే అంశం. అంతర్జాతీయంగా బలహీన డిమాండ్, రవాణా ఖర్చులు పెరగడం వంటివి ఎగుమతులకు సవాల్‌గా మారాయి. అయితే, దేశీయ ఆర్థిక కార్యకలాపాలు మాత్రం చాలావరకు స్థిరంగా ఉన్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 6.9శాతం నుంచి 6.6శాతానికి తగ్గిస్తున్నాం. రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను కూడా 4.6 శాతం నుంచి 5.1శాతానికి పెంచుతున్నాం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు నిబంధనలను సరళీకరించాం. ఉక్రెయిన్ మార్కెట్‌లో ఎన్‌ఆర్‌ఐలు, ఓవర్సీస్ సిటిజన్స్ పెట్టుబడుల పరిమితిని పెంచాం. ఎక్స్ఛేంజ్ రేటుపై ఆర్‌బీఐ విధానాల్లో ఎలాంటి మార్పు లేదు. మన దేశీయ కరెన్సీ రూపాయి నిర్దేశిత సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నప్పటికీ మరీ ఎక్కువగా నష్టపోలేదు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఆర్థికంగా ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఆర్‌బీఐ సిద్ధంగా, అప్రమత్తంగా ఉంది.

## స్టాక్‌మార్కెట్.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

దేశీయ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు, ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ ప్రకటించిన నేపథ్యంలో మన సూచీల్లో ఊగిసలాట కనిపించింది. ఐటీ, మెటల్ సెక్టార్ల షేర్లు నష్టపోయాయి. ఉదయం సెన్సెక్స్ 74,629 వద్ద ప్రారంభమైంది. క్రితం ముగింపుతో పోలిస్తే మార్కెట్ లాభాల్లోనే ప్రారంభమైంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ ప్రకటన తర్వాత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 116 పాయింట్ల నష్టంతో 74,243 వద్ద ముగియగా.. నిఫ్టీ 49 పాయింట్ల నష్టంతో 23,366 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.94 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌యూఎల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు రాణించాయి. హిందాల్కో, విప్రో, ట్రెంట్, కోల్ ఇండియా, టీసీఎస్ షేర్లు నష్టపోయాయి.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం
Singidi శనివారం 8-8-2026

## తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేసిన జయశంకర్

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల బ్యూరో (సింగిడి): :** తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## 'విజయసాయి'లో తెలుగు భాషా ప్రదర్శన



**బోధన్ ప్రతినిధి, (సింగిడి): :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బోధన్‌లోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా గొప్పతనాన్ని చాటుతూ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పాఠశాల అకాడమిక్ ఇంచార్జి సువర్చల, యాజమాన్యం అధ్యాపక బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తెలుగు భాష ప్రాముఖ్యత చాటుతూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తెలంగాణ మాండలికం పదాలు, ఆటల ద్వారా తెలుగు అక్షరాలు, పదాల కూర్పు, సామెతలు, తెలుగు భాషా పరిజ్ఞానాన్ని చాటే పటాలు, తెలంగాణ సాంప్రదాయ కళారూపాలతో అద్భుతమైన ప్రదర్శనను చాటారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి అకాడమిక్ ఇంచార్జ్ సువర్చల తెలుగు విభాగం అధిపతి శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి

**కల్వకుర్తి, (సింగిడి):** కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి, కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. విద్యా, పర్యావరణ సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా సుమారు రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను



నిర్దేశించుకొని విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. తదుపరి మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమాల్లో, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, మీడియా ప్రతినిధులు , ప్రజలు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ చెన్నయ్య

**నాగర్ కర్నూల్ (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురు వారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి సేవలను స్మరించుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రొఫెసర్ జయ శంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, అచంచల సంకల్పం కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో ఆయన జీవితాంతం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ఉద్యమకారుడిగా జయశంకర్ సమాజానికి అందించిన సేవలు అమూల్యమైనవని చెన్నయ్య తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటికీ సమకాలీనమైనవేనని అన్నారు. యువత ముఖ్యంగా జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా



సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ద్వారా జయశంకర్ ఆశయాల సాధనకు తమ వంతు పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం సాధనలో ఆయన చూపిన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటయ్య, ఏవో చంద్ర శేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయి దహనం



**కొత్తగూడెం, (సింగిడి):** ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకున్న రూ. 3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయిని గురువారం దహనం చేశారు. వివరాల ప్రకారం, కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 316.07 కిలోలు, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 329.51 కిలోలు, పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 43.62 కిలోలు, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 6.90 కిలోల గంజాయిని ప్రభుత్వ అనుమతి పొందిన ఏడబ్ల్యూఎస్ కన్సల్టెన్సీ గోపాల్‌పేట (తల్లాడ మండలం)లోని గంజాయి దహన కేంద్రంలో నిబంధనల ప్రకారం కాల్చివేశారు. నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ (ఈఎస్) శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ సీఐలు మరియు ఇతర సిబ్బంది సమక్షంలో దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నా బాధ్యత

### మెగా జాబ్ మేళాతో 2వేలకు పైగా ఉద్యోగాలు

#### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల శ్రీరామ గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో 60 కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రధానంగా 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమలకు నిరుద్యోగులకు మధ్య వారధిగా నిలిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. నిజామాబాద్ యువతలో ఎంతో ప్రతిభ ఉందని, వారికి సరైన మార్గదర్శనం



అందించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రముఖ కంపెనీలను నేరుగా ఇందూరుకు తీసుకురావడం కార్యక్రమ ప్రధానఉద్దేశమని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థి బయోడేటా విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు, ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఉదయం 9 గంటల నుంచి హాజరుకావాలని కోరారు. అలాగే జాబ్ మేళా కు సహకరిస్తున్న కంపెనీలు, వాలంటీర్లు, భాగస్వామ్య సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాముకాటుకు విద్యార్థి మృతి

### ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి మృతి

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

### బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి

### - తెలంగాణ రక్షణ సేన



**నారాయణ పేట ప్రతినిధి, (సింగిడి):** నారాయణ పేట్ మండలం ఎక్లాస్ పూర్‌కి చెందిన పిచ్చకుంట్ల రంజిత్ కుమార్ అనే మూడో తరగతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇది ప్రభుత్వ, విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన అమాయక బాలుడు చదువుకోవాలనే ఆశతో పాఠశాలకు వెళ్లి తిరిగి శవంగా ఇంటికి రావడం ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోందన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచకుండా, విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన క్లాస్ టీచర్, ప్రధానోపాధ్యాయుడు సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వ సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పుడు పాఠశాలల్లో పాము కాటుకు కూడా చిన్నారులు బలవుతున్న పరిస్థితి అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థుల భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పొదలు, చెత్త, పాములు ఇతర విషజంతువులు సంచరించే ప్రాంతాలను పూర్తిగా తొలగించి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున జిల్లా అధ్యక్షులు, నారాయణ పేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు బంగారు బాట చూపాలి

### జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాట చూపే విధంగా అధ్యాపకులు బోధన చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన అధ్యాపకులకు రెండు రోజుల ఓరియంటేషన్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యా బోధన చేయాలని అన్నారు. తెలుగు, హిందీ, సివిక్స్, ఎకనా మిక్స్ సబ్జెక్ట్ లలో జరుగుతున్న శిక్షణ తరగతులకు జిల్లాలోని పలు ప్రాంతాల అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జయశంకర్ జన్మదినం సందర్భంగా విద్య అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్, పలువురు అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కలెక్టర్ ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, రచనలు, పరిశోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఏవో అనిల్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్వో రషీద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళాసంఘాల సభ్యులు ఉపాధి అవకాశాలతో బలోపేతం కావాలి

### రుణాలను సద్వినియోగం చేసుకుంటేనే ఆర్థిక సాధికారత.

### రుణాల వసూలులో పురోగతి ఉండాలి.. స్త్రీ నిధి జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్

**గద్వాల బ్యూరో (సింగిడి):** మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వ్యాపార, ఇతర ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సెర్ప్, మెప్మా ద్వారా ప్రతి ఏటా పెద్ద ఎత్తున మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నప్పటికీ ఎంతమంది వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రుణాలతో చిన్నచిన్న వ్యాపారాలు కాకుండా ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను తయారు చేసేలా సృజనాత్మకతతో ఆలోచించి ముందుకెళ్లాలన్నారు. పౌల్ట్రీ, డెయిరీ, ఫిషరీస్, తదితర పాడి పరిశ్రమ అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర ఉండేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులే సొంతంగా ఎలక్ట్రికల్ ఆటోలు, మినీ వ్యాన్లు వంటి వాహనాలు కొనుగోలు చేసి ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. పాత సంఘాలకే రుణాలు ఇవ్వడం కాకుండా స్నేహ కమిటీలు, ఇతర సంఘాల సభ్యులు సైతం వడ్డీ లేని రుణాలను పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. ఈ విషయంలో సంబంధిత సీసీలు, ఏపిఎంలు పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో మొత్తం 9600కు పైగా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, ఇందులో కొంతమంది తీసుకున్న రుణాలను



చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో ఈనెల 30వ తేదీలోగా చెల్లించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రుణాల వసూలులో పురోగతి ఉండేలా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలు తీసుకునే రుణాల సద్వినియోగంకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ అవసరమని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు కుడుతున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకు సకాలంలో అందజేసేలా ప్రక్రియను వేగవంతం చేయించాలన్నారు. గ్రామైక్య సంఘాల భవనాల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాస్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ సందీప్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతమ్మ, డిపిఎంలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

### సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ చేసిన కలెక్టర్ అంకిత్



**లక్ష్మీదేవిపల్లి (సింగిడి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా కంది, పెసర, మినుము, శనగ వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మనిర్భరత మిషన్ కింద సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన ప్యాకెట్లను అందజేశారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి సంరక్షణ చర్యలు పాటించాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు మాట్లాడుతూ పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు రైతులకు మెరుగైన ఆదాయం అందిస్తాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పవన్‌కుమార్ రెడ్డి

**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండలం రాంపూర్‌లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఈ ఓ స్నేహలత, ఇన్స్పెక్టర్ ప్రణీత్ వచ్చి పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం జరిపించారు. సభ్యులందరూ కలిసి చైర్మన్ గా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నాపై నమ్మకంతో చైర్మన్ బాధ్యతలు అప్పగించిన గ్రామ పెద్దలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాసచారి, గ్రామ పెద్దలు రామ్ రెడ్డి కృష్ణ హనుమాన్ దేవాలయం వెంకట్ రెడ్డి చిన్నా హరి మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి పెంటయ్య రంగా రెడ్డి అశోక్ రెడ్డి లక్ష్మయ్య తిక్కల కృష్ణ వెంకటయ్య రాములు వార్డ్ మెంబర్సు జంగిలి సుధాకర్ రమేష్ డైరెక్టర్ కాకి జయమ్మ కటికల జంగయ్య బాలరాజు ప్రవీణ్ రెడ్డి వెంకటయ్య రమేష్ యువకులు శివ వెంకటేష్ శ్రీకాంత్ రాము జగదీష్ కుమార్ శివ గణేష్ వంశీ కిరణ్ శివ చందు తదితరులు ఈ పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయంతి వేడుకలు

**కల్వకుర్తి (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి ప్రొఫెసర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంచార్జీ ఎంపిడిఓ గాలి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన విశిష్ట సేవలు చిరస్మం`ణీయమని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్‌కు భారతరత్న ఇవ్వాలి

### ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వంగూరు జయశంకర్



**నాగర్ కర్నూల్ (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ కు భారతరత్న ఇవ్వాలని ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వంగూరి జయశంకర్. ధనోజు అరవింద చారి కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉయ్యాలవాడ అంబేద్కర్ విగ్రహం దగ్గర. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ 92 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అక్కడ చదువుతున్న చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంగూరు జయశంకర్ అరవింద చారి మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. నీళ్లు నిధులు. నియామకాలలో జరుగుతున్న అన్యాయాన్ని నాటినుండి లెక్కలతో సహా ప్రజలకు మేధావులు విద్యావంతులను చైతన్యం చేసి నిరంతరం తెలంగాణ కోసం తపించేవాడని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రజానీకానికి ఆయన విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం. గుర్తించి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. ఉయ్యాలవాడ ప్రభుత్వ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనాథ్. రాజేందర్ రాధిక శ్రీలత నికిత స్వర్ణలత టీచర్స్ తో పాటు. ట్రస్ట్ ట్రెజరర్ మహేష్. సభ్యులు జంపుల్. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే టీవీయూవీ లక్ష్యం

### దశాబ్ది ఉత్సవాల్లో విద్యార్థులకు ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానం

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం గురువారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీయూవీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆవిర్భావం, గత పదేళ్లుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి వారిని మరింత ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహించడమే అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్య అతిథి డా. కవిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా సాధించగలరని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. టీవీయూవీ దశాబ్ద కాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు.




డీఐఓ రవికుమార్ మాట్లాడుతూ చదువులో కష్టపడితే విజయం సొంతమవుతుందని పేర్కొన్నారు. టీవీయూవీ ఆధ్వర్యంలో అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డులు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీవీయూవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అడ్వకేట్ ఆశ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో టీవీయూవీ నాయకులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామవత్ లాల్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఏర్పాటై నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డులను నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి సన్మానిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. టీవీయూవీ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ నెలలో ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హభా అధ్యక్షులు విశ్వతేజస్ నవీన్, కావ్య, టీవీయూవీ జిల్లా అధ్యక్షులు రాంపూర్ అజయ్, నగర అధ్యక్షులు సుభాష్, వేణు, నిశ్వంత్, బన్ని, జస్వంత్, పందు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు అందించాలి

**ప్రతి తల్లి గౌరవంగా పాలిచ్చే వాతావరణం కల్పించాలి... ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లిపాల బ్యాంకుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చర్యలు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**







**నాగర్ కర్నూల్ (సింగిడి):** తల్లిపాలు శిశువుకు ప్రకృతి దేవుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని, నవజాత శిశువు పుట్టిన అరగంటలోపే తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితానికి బలమైన పునాది వేయవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. శిశువు తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తి కూడా లభిస్తుందని తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మంద పుల్లారెడ్డి (ఎంపీఆర్) ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీలో శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి నాగర్‌కర్నూల్ కేసరి సము ద్రం మినీ ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో వైద్య కళాశాల విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ, డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు, తల్లిపాలు బిడ్డకు జీవనాధారం వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచేల అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం కేసరి సముద్రం ట్యాంక్ బండ్ పై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., తల్లిపాలు ఇవ్వడం అనేది ప్రకృతిలో అత్యంత పవిత్రమైన ప్రక్రియ అని అన్నారు. బస్టాండ్ల, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో తల్లులు తమ చిన్నారులకు పాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు సమాజం దానిని, చెడు ఆలోచనలతో కాకుండా గౌరవప్రదంగా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

అలాంటి సందర్భాలను అపార్థం చేసుకోకుండా, తల్లి,బిడ్డల ఆరోగ్యం, వారి అనుబంధానికి సంబంధించిన పవిత్రమైన ప్రక్రియగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని కలెక్టర్ సూచించారు. శిశువు పుట్టిన వెంటనే తొలి అరగంటలో తల్లిపాలు అందించడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. జననం తర్వాత మొదటి మూడు రోజులలో వచ్చే ముర్రు పాలు (కొలస్ట్రం) శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి టీకా వంటివని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకుండా బిడ్డకు తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆ పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందించి, అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం లేదా నీరు కూడా అవసరం లేదని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం వల్ల పిల్లల్లో భవిష్యత్తులో శిశువు రక్తహీనత, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధుల ముప్పు తగ్గుతుందని వైద్యుల సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ సంబంధిత క్యాన్సర్లు, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గడమే కాకుండా తల్లి,బిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత, భావోద్వేగ బంధం మరింత బలపడుతుందని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో తల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పిల్లలకు పాలిచ్చే వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత అని కలెక్టర్ అన్నారు. గర్భిణులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, తొలి గంటలోనే తల్లిపాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో దాదాపు 97 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నప్పటికీ, పుట్టిన అరగంట లోపు కేవలం 37 శాతం మంది శిశువులకు మాత్రమే తల్లిపాలు అందుతున్నాయనే గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తల్లిపాల కొరత కారణంగా ఒక్క శిశువు కూడా ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా తల్లిపాల బ్యాంకుల ఏర్పాటు కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ బ్యాంకుల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తల్లిపాలు అందుబాటులో లేని నవజాత శిశువులకు సురక్షితమైన తల్లిపాలను అందించి వారి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గ్రామీణ స్థాయి వరకు విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మిం చేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ....., డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా తల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడ తాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, ఎంపీఆర్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఎం. పుల్లారెడ్డి, డాక్టర్ హరిప్రియ, డాక్టర్ రోహిత్, వైస్ చైర్‌పర్సన్, రెడ్‌క్రాస్ చైర్మన్ సాయిబాబా, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, సీడీపీఓ శోభారాణి, వైద్యాధికారులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ విద్యార్థులు, వైద్య విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సిద్ధాంతాలు, మార్గదర్శకత్వంలోనే

## తెలంగాణ రాష్ట్ర సాధ్యం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ఆచార్య జయశంకర్ సార్ సిద్ధాంతాలు, మార్గదర్శకత్వం లేకపోతే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమయ్యేది కాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ పోరాట పథ నిర్దేశకుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం నగరంలోని కంటేశ్వర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జయశంకర్ సార్ ఒక బీసీ బిడ్డ కావడం ప్రతి బీసీ సమాజానికి గర్వకారణమన్నారు. ఆచార్య జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి అందించిన సైద్ధాంతిక భరోసా, ఆయన నిస్వార్థ సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన సుమారు 1,200 మంది అమరవీరుల్లో అత్యధికులు బీసీ వర్గాలకు చెందిన వారేనని అన్నారు. తెలంగాణ నిర్మాణంలో బీసీల పాత్రను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, అపర్ణ, చంద్ర కాంత్, శ్రీనివాస్, నరసయ్య, రేఖ, అనిల్, సత్యనారా యణ, సదానంద్ తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్వెన్షనల్ రేడియాలజీ

## ఆధునిక వైద్యంలో పిన్‌హోల్ విప్లవం





**నిజామాబాద్ (సింగిడి):** పెద్ద కోతలు పెట్టే ఓపెన్ సర్జరీల అవసరం లేకుండా... ఎక్స్-రేలు, ఆంజియోగ్రఫీ, సీటీ స్కాన్‌లు, అల్ట్రాసౌండ్ ,ఎం ఆర్ ఐ వంటి అధునాతన ఇమేజింగ్ సాంకేతికతల సహాయంతో పిన్‌హోల్ (చిన్న రంధ్రం) ద్వారా సంక్లిష్టమైన రక్తనాళాల సమస్యలకు అత్యంత ఖచ్చితత్వంతో చికిత్స చేయవచ్చని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఇంటర్వెన్షనల్ అండ్ న్యూరో రేడియాలజిస్ట్ డాక్టర్ మనీషా తెలిపారు. గురువారం నిజామాబాద్ యశోద ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మెకానికల్ థ్రాంబెక్టమీ, ఆంజియోప్లాస్టీ, స్టెంటింగ్ వంటి ప్రక్రియలు మెదడులోని రక్తనాళాల అడ్డంకులను తొలగించి తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌లను సమర్థవంతంగా నయం చేస్తాయని, అలాగే అధునాతన కాయిలింగ్ విధానాల ద్వారా ప్రాణాంతకమైన అన్యూరిజమ్‌లను పునరుద్ధరించి మెదడులో రక్తస్రావాన్ని నివారించవచ్చని తెలిపారు. తీవ్రమైన గుండె, నరాల అత్యవసర సమస్యలతో పాటు, క్యాన్సర్ కణితులు, గర్భాశయ ఫైబ్రాయిడ్లు, ప్రోస్టేట్ గ్రంథి వాపు, థైరాయిడ్ సమస్యలకు కుట్లు లేని అధునాతన చికిత్సలను ఆధునిక ఐ ఆర్ అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. జనవరి 16, 1964న ఒక వృద్ధురాలి కాలు తొలగించకుండా కాపాడేందుకు ప్రపంచంలోనే తొలిఆంజియోప్లాస్టీని నిర్వహించిన ప్రముఖ అమెరికన్ రేడియాలజిస్ట్ డాక్టర్ చార్లెస్ థియోడోర్ డాటర్‌ను ఈ రంగానికి పితామహుడిగా డాక్టర్ మనీషా జోషి గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఈ విభాగం ఎంతో విస్తరించిందని చెబుతూ సాంప్రదాయ శస్త్రచికిత్సలకు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న ఈ ఆధునిక, అతి తక్కువ కోతతో కూడిన చికిత్సల కోసం స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులను సంప్రదించాలని ఆమె రోగులకు సూచించారు.


## నూతన మారుతి బ్రీజా షోరూం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి (సింగిడి):** )కల్వకుర్తి పట్టణంలోని శ్రీ జయరామ మోటార్స్ మారుతి కార్ షోరూమ్ నందు నూతన మారుతి బ్రీజా కార్ లాంచింగ్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బ్యాంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేయడం ద్వారా నూతన వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, అధునాతన టెక్నాలజీ, మెరుగైన మైలేజ్ అత్యుత్తమ సేఫ్టీ ఫీచర్లతో విపణిలోకి వచ్చిన 'న్యూ బ్రీజా' కారు కొనుగోలుదారులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్న శ్రీ జయరామ మోటార్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ జయరామ మోటార్స్ సేల్స్ మేనేజర్ గిరిధర్ గౌడ్, టీమ్ లీడర్లు ఎం. సైదన్న, కె. హరీష్, మధు, ఇ. నవీన్ కుమార్ పాటు షోరూమ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళ్లు



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య 92వ జయంతి ఉత్సవాల సందర్భంగా పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం తరపున ఘన నివాళి అర్పించారు. ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి నాయకుడు తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు జయశంకర్ సార్ అన్నారు. తెలంగాణ సచివాలయంలో అసెంబ్లీలో ప్రతి జిల్లా కార్యాలయంలో జయశంకర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వడ్ల భాస్కరాచారి, గౌరవాధ్యక్షులు జి. విజయకుమార్, శ్యామలపల్లి బిక్షపతి, కృష్ణమూర్తి, నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన అరుణ కెరటం

**కామ్రేడ్ అయోధ్యకు రెడ్ సెల్యూట్ జ్ఞాపక స్థూపాన్ని ఆవిష్కరించిన సిపిఐ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు**







**మణుగూరు (సింగిడి):** కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత ఉమ్మడి ఖమ్మం జిల్లా టైగర్ లాగా వ్యవహరించిన, బోల్లోజు అయోధ్య చారి సంస్కరణ సభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామంజర గ్రామంలో అట్టహాసంగా గురువారం నిర్వహించారు. కమ్యూనిస్టు యోధుడు నాలుగు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ, పార్టీకి పెద్ద తలగా గుండెగా వ్యవహరించాడు. ఏడాది క్రితం నేలకి ఒరిగిన ఎర్ర ధ్రువ రత్నం అయోధ్య చారి కి రాష్ట్ర పార్టీ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు సిపిఐ పార్టీ తరపున రెడ్ సెల్యూట్ సమర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా కూనమినేని సాంబశివరావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పార్టీలో పెద్దతలగా వ్యవహరిస్తూ, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కార్యకర్తల కష్టాలు ఉన్నప్పుడు తన కష్టంగా భావిస్తూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పరంగా వ్యవహరిస్తూ అందరికీ అండదండలుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన లేని లోటు రాష్ట్రసీపీ పార్టీకి భారీ నష్టం జరిగిందని ఆయన అన్నారు. ఆయన మరణం యాదృచ్ఛికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం సిపిఐ పార్టీకి ఇప్పటికీ మింగుడు పడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో రాజకీయాల్లో సైనికుడుగా వ్యవహరిస్తూ అన్ని పార్టీలకు మార్గదర్శకుడుగా వ్యవహరిస్తూ అందరినీ కట్టడి చేసిన స్థాయిలో ఉన్న అయోధ్య చారి లేకపోవడం సీఐ పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం లో నాలుగు దశాబ్దాల కాలం క్రితం నుంచి ఈ ప్రాంతంలో భూస్వాములు, పెత్తందారు వ్యవస్థ నిర్మూలనకు తీవ్రంగా కృషి చేసిన వ్యక్తి అయోధ్య చారి అని ఆయన పేర్కొన్నారు. సిద్ధాంతపరంగా పనిచేసిన అయోధ్య చారికి తీవ్రవాదులగ్రూపు నుంచి అనేక బెదిరింపులు, ఒక్కొక్కసారి ప్రాణగండాల నుంచి కూడా బయటపడటం జరిగిందని అని అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు బూర్జువ వ్యవస్థను నిర్మూలించేందుకు సిపిఐ పార్టీ తరపున అయోధ్య ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన వ్యక్తిని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో విప్లవ కెరటం లాగ ఎగిసిపడిన అయోధ్య చారి మరణం నేటికీ సిపిఐ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో అన్ని రాజకీయ పార్టీలను ఒకే తాటి మీదకు తీసుకుని వచ్చి చానిక్యుడు లాగా వ్యవహరించేవాడని ఆయన అన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతానికి తీవ్రం నష్టం జరుగుతుందని, రాజకీయంగా ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా భారీగా నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అయోధ్య చారి ఆశయాలను ఆయన భావాలను కచ్చితంగా ఈ ప్రాంతంలో అమలు చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**కేంద్రంలో బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు కూనమినేని సాంబశివరావు**

కేంద్రంలో బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్ర ను సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు కూనమినేని సాంబశివరావు పినపాక మండలం ఎడుల్లా బయ్యారం క్రాస్ రోడ్ లో చైతన్య యాత్రను ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో సిపిఐ పార్టీ సిద్ధాంతాలనుగ్రామ గ్రామాన కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 6 నుంచి 12 వ తారీకు వరకు ప్రజా చైతన్య యాత్రలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. అధికార పక్షమైన ప్రతిపక్షమైన ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ప్రజలు తరపున కూడా సుదీర్ఘ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షామీర్ పాషా, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సర్ రెడ్డి పుల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ మున్నా లక్ష్మికుమారి, స్థానిక నాయకులు రాంగోపాల్, దుగ్గిరాల సుధాకర్, సోంది కుటుంబరావు, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

# తొలి నీటి కుంట నిర్మాణానికి భూమిపూజ


**పనులు ప్రారంభించిన డీపీఓ ఎంపీడీఓ, సర్పంచ్.. వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం**



**తిరుమలాయపాలెం , (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలసిరి' పథకం మండల పరిధిలో సరికొత్త జల విప్లవానికి నాంది పలికింది. మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో గురువారం మొట్టమొదటి నీటి కుంట (ఫార్మ్ పాండ్) నిర్మాణానికి అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు గోవింద సురేష్ వ్యవసాయ క్షేత్రంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి డీపీఓ వినోద్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ షేక్ షీలా సాహెబ్, స్థానిక సర్పంచ్ నల్లమల్ల కీర్తి సాంప్రదాయబ ద్ధంగా ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్షేత్రస్థాయి సమావేశంలో ముఖ్యులు మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ప్రతి వర్షపు బొట్టునూ సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 'జలసిరి' కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, అది రైతాంగ జీవనరేఖ అని కొనియాడారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఈ కుంటల్లో నిల్వ చేయడం వల్ల చుట్టుపక్కల బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుంది. పొడి వాతావరణం లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఈ నీటి కుంటల్లోని నిల్వ నీరు పంటలను ఎండిపోకుండా కాపాడే అత్యవసర సంజీవనిలా పనిచేస్తుంది. నీటి లభ్యత పెరగడం వల్ల రైతులు సంప్రదాయ పంటలతో పాటు లాభదాయకమైన వాణిజ్య, ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపే అవకాశం కలుగుతుంది. అర్హులైన రైతుల పొలాల్లో ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఈ నీటి కుంటలను నిర్మిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ఎర్రగడ్డ గ్రామంలోని మిగతా ప్రగతిశీల రైతులు కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ చేన్లలో నీటి కుంటల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ పొలంలో మండలంలోనే మొదటి నీటి కుంట నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల రైతు గోవింద సురేష్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గతంలో నీటి ఎద్దడి వల్ల పడ్డ ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఈ పథకం ద్వారా తమ పంటలకు శాశ్వత నీటి భరోసా లభిస్తుందని నమ్మకం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఎంపీ ఓ మీరా, గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య సురేష్, ఏఈఓ, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద సుధాకర్, , స్థానిక నాయకులు ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ గద్దల సుధాకర్ బెల్లం శ్రీధర్, నల్లమల్ల నిరన్ కుమార్, గుండేటి వెంకటేశ్వర్లు, రైతులు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ

## ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. బోధన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్లలో, పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా పెంచి పోషించి సంరక్షించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుదామోదర్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వివిధ వార్డ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా.. ప్రజల కోసం పోరాటం!

**53 డివిజన్ ఇన్చార్జ్ ముద్దంగుల మహేష్ ఆధ్వర్యంలో నిరసన**
**కదిలిన యంత్రాంగం.. గణేష్ టెంపుల్ రహదారి మరమ్మతులు ప్రారంభం**
**బిఆర్ఎస్ నిరసనతో స్పందించిన అధికారులు.. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**





**కొత్తగూడెం, (సింగిడి):** అధికారంలో ఉంటేనే కాదు, అధికారం లేకపోయినా ప్రజల సమస్యలను తమ బాధ్యతగా భావించి వాటి పరిష్కారం కోసం పోరాడడమే నిజమైన ప్రజా సేవ అని మరోసారి నిరూపితమైంది. కొత్తగూడెం పురపాలక పరిధిలోని 53వ డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ నుండి ప్రగతి నగర్ గొల్లగూడెం వెళ్లే రహదారి తీవ్ర దెబ్బతిని, గుంతలమయంగా మారడంతో స్థానికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది. ఆ డివిజన్ బిఆర్ఎస్ ఇన్చార్జ్ ముద్దంగుల మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి దశల వారీగా నిరసనలు తెలియజేసి సమస్యకు పరిష్కారం చూపారు.

**ప్రజా సమస్యపై గళమెత్తిన బీఆర్ఎస్..**

గత కొన్ని రోజులుగా గుంతలు పడి అధ్వానంగా తయారైన ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ 53వ డివిజన్ ఇన్‌చార్జ్, కోఆర్డినేటర్ ముద్దంగుల మహేష్ నాయకత్వంలో అనేకసార్లు స్థానికులతో కలిసి ప్రత్యక్ష నిరసన తెలిపారు. ప్రజా సమస్యను తీవ్రంగా పరిగణించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో యంత్రాంగంలో చలనం వచ్చింది.

**చకచకా సాగుతున్న రోడ్డు మరమ్మతులు..**

బీఆర్ఎస్ నాయకుల పోరాటానికి, ప్రజా నిరసనకు దిగివచ్చిన సంబంధిత అధికారులు తక్షణమే స్పందించారు. సదరు రహదారిపై గుంతలను పూడ్చి, కంకర (మెటల్) వేసి రహదారి పునరుద్ధరణ పనులను గురువారం ఉదయం నుంచే వేగవంతంగా ప్రారంభించారు. గుంతలతో నిండిన రహదారి ప్రయాణానికి అనుకూలంగా మారుతుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటం నిరంతరం: ముద్దంగుల మహేష్**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ 53వ డివిజన్ ఇన్‌చార్జ్ ముద్దంగుల మహేష్ మాట్లాడుతూ... "అధికారంలో ఉన్నామా లేదా అనేది ముఖ్యం కాదు, ప్రజా సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయం. అధికారం లేకున్నా ప్రజల తరఫున పోరాడి పనులు చేయించే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ప్రజల నమ్మకమే మా బలం.. ప్రజా సేవే మా ఆశయం. రాబోయే రోజుల్లో కూడా డివిజన్‌లోని ప్రతి ప్రజా సమస్యపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

### అదనపు పిపీ బాలకృష్ణకు ఆత్మీయ మిత్రుల సన్మానం



**హుజూర్‌నగర్ (సింగిడి):** హుజూర్‌నగర్ కోర్ట్ కు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణను గురువారం ఆత్మీయ మిత్రబృందం అధ్వర్యంలో ఘనంగా శాలువ గజామాలతో సన్మానం చేశారు. కోర్ట్ ను ఆశ్రయించే సబ్బండ వర్గాల ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందించాలని భవిష్యత్ లో కుక్కడపు బాలకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని రిటైర్డ్ సబ్ ఇన్స్పెకర్ దొంతగాని నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో రేపాకుల మురళీ దుగ్గి బ్రహ్మం, రేపాకుల కోటయ్య, చిలకరాజు లింగయ్య అజయ్ కుమార్, వడ్లాణపు గురవయ్య, దుగ్గి ఉష్రశ్రీ చిక్కుళ్ళ గోవింద్ ఇందిరాల రామకృష్ణ రేపాకుల నరసింహా, రామకృష్ణ, వడ్లాణపు రామకృష్ణ చిలకరాజు సైదులు దుగ్గి వేణు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్ ఆశయాల సాధనకు
## యువత కృషి చేయాలి: ఎంపీడీవో సుష్మ



**కోదాడ /అనంతగిరి, (సింగిడి):** జయశంకర్ సార్ ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని అనంతగిరి ఎంపీడీవో సుష్మ అన్నారు. ఆచార్య ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కస్తూరిబాలో అర్ధరాత్రి కలకలం?..
## బాలికల భద్రతపై ప్రశ్నలు!

**డిఈఓ అనుమతి లేకుండా పాఠశాలలో అనుమతించను ప్రిన్సిపాల్**

**సంఘటన వెలుగులో రాకుండా ప్రయత్నించిన పాఠశాల సిబ్బంది?**

**మోతే, (సింగిడి):** మండలం కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రవిపహాడ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గంజాయి సేవించి ప్రహరీ గోడ దూకి వసతి గృహంలోకి ప్రవేశించి ఓ మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడి యత్నానికి పాల్పడ్డాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో పాఠశాల భద్రతపై ప్రశ్నలు తలెత్తగా, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వకుండా అంతర్గతంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం, సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించడంలో ఆలస్యం జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన అంతా జరగడానికి గల కారణాలు స్థానికంగా మండలానికి చెందిన వంట మనుషులు స్కావెంజర్లు అటెండర్లు ఉండడంతోనే వారి సెల్ఫోన్లతోని విచ్చలవిడిగా విద్యార్థినిలు సెల్ ఫోన్లు ఇవ్వడంతోనే ఈ సంఘటనలు జరిగాయనే చర్చ జరుగుతుంది. అదేవిధంగా పాఠశాల భద్రతలో లోపాల వల్లే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఓ వ్యక్తి సులభంగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశించే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నిస్తున్నారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల రక్షణకు తగిన భద్రతా చర్యలు అమలు చేశారా లేదా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు....

### జయశంకర్ జయంతి వేడుకలు.



**కామారెడ్డి రూరల్, (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి,తెలంగాణ ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ అని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పోలీస్ అధికారులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, డీఎస్పీ గట్టు మల్లు,సీఐ సంపత్,ఆర్‌ఐలు సంతోష్ కుమార్,నవీన్ కుమార్,ఎస్‌ఐలు,ఆర్‌ఎస్‌ఐలు,మినిస్టీరియల్ సిబ్బంది,కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి



**కామారెడ్డిప్రతినిధి, (సింగిడి):** బాన్సువాడ పట్టణం లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా కాసుల బాలరాజ్ మాట్లా డుతూ.. జయశంకర్ సార్ ఆశయాలు తెలంగాణకు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత ఉపాధి, విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

# నియోజకవర్గం లోని కాలనీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం... ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మల్కాజిగిరి, (సింగిడి):** ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని కాలనీలు, బస్తీలలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జులై నెలలో శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కాలనీ లోని పలు సమస్యలను పరిష్కారించేందుకు, కాలనీ లో విజిట్ చేయాలని గత నెలలో కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మన విజ్ఞప్తి మేరకు కాలనీ లో విజిట్ చేసి సీసీ రోడ్లు, కరెంట్ సమస్య లను తక్షణమే పరిష్కరించేందుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం మన కాలనీలో సీసీ రోడ్లను 26 లక్షల తో సాంక్షన్ చేయించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సుధాకర్, సెక్రటరీ అఖిల్, జాయింట్ సెక్రటరీ మునీర్, హరీష్, కృష్ణ లు ఎమ్మెల్యే ని సైనిక్ పురి లోని తన నివాసం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆగస్టు 9న జరిగే బోనాల పండుగకు మన కాలనీ కి రావాలని ఆహ్వానించగా, తప్పకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తానని హామీ ఇచ్చారు.



# సంఘవ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయి: ఎస్పీ రాజేష్ చంద్ర.

**కామారెడ్డి రూరల్, (సింగిడి):** కామారెడ్డి జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లు,క్రిమినల్ బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ కాట్యాడ బాపురావు అలియాస్ బాపురావు,వజ్జేపల్లి గ్రామం,సదాశివనగర్ మండలానికి చెందిన వ్యక్తిపై తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం--1986 (పిడి యాక్ట్) కింద జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్,డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు గతంలో కూడా పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉండగా,ఇటీవల దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన దోపిడీ కేసు,గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు ఎక్స్‌టార్షన్,క్రిమినల్ బెదిరింపుల కేసుల్లో అతడు కీలక నిందితుడుగా ఉన్నాడు. ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం,జర్నలిస్టు పేరుతో భయాందోళనలు సృష్టించడం,దోపిడీలకు పాల్పడినటువంటి వంటి చర్యలతో ప్రజా శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించినందున అతనిపై పిడి యాక్ట్ అమలు చేశారు. ప్రస్తుతం నిందితుడు న్యాయపరమైన నిర్బంధంలో ఉండగా,జిల్లా కలెక్టర్ జారీ చేసిన డిటెన్షన్ ఉత్తర్వులను సంబంధిత అధికారులు నిజామాబాద్ సెంట్రల్ జైలులో అందజేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రజల్లో భయం, అభద్రత సృష్టించే దోపిడీలు,బలవంతపు వసూళ్లు,క్రిమిన ల్ బెదిరింపులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే వ్యక్తులపై సాధారణ చట్టాలతో పాటు అవసరమైతే పిడి యాక్ట్ ను కూడా కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘవ్యతిరేక శక్తులపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.



# ప్రతి ఒక్కరూ పరమత సహనం పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, (సింగిడి):** అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని బిసి కాలనీలో నూతనంగా నిర్మించిన ఎలిం పవర్ చర్చిని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమ, మానవత్వమేనని పేర్కొన్నారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ వాటి అంతిమ లక్ష్యం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పటాన్చెరు నియోజకవర్గంలో మతసామరస్యం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చర్చి ప్రతినిధి చంద్రప్ప, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల గోడ కరపత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల, (సింగిడి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రవేశాల గోడ కరపత్రికను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా విద్యాధికారి రాములు, టాస్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ చదువుకు దూరమైన యువతీ యువకులు టాస్ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జిల్లా విద్యాధికారి రాములు మాట్లాడుతూ చదువుకు దూరమైన విద్యార్థులను గుర్తించి టాస్‌లో చేరేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. టాస్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యత పెంపొందించేందుకు ప్రతి గ్రామంలో చదువుకు దూరమైన వారిని టాస్‌లో చేర్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్కరాజు, సిరిపురం రాజేందర్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం: జేఏసీ వెంకన్న

**మల్కాజిగిరి, (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ ఉద్యమ నాయకులు, జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా, ఉద్యమానికి ఊపిరి, తెలంగాణ సిద్ధాంతానికి మార్గదర్శి, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయమని, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధం పరశురాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, ఉపేందర్, నర్సింగ్, సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, కాటం రాజు, ఉస్మాన్, బాబు పటేల్, చంద్రమౌళి, కరీం, సైదులు, అమినుద్దీన్, చిన్న యాదవ్, రాము యాదవ్, హేమంత్ పటేల్, సిక్క ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, శివ గౌడ్, ఫరీద్, ఎస్ నర్సింగ్ రావు, రాజు, శ్రీకాంత్ యాదవ్, కిరణ్, అనిల్, సందీప్, బాల కృష్ణ, కిట్టు, నర్సింగ్ రావు, శ్రీధర్, శ్రీకాంత్, మారుతి, రవీందర్, నాగేష్, లక్ష్మణ్, ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయామే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం: ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రాజేంద్రనగర్, (సింగిడి):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్షా సమావేశం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూరాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి ప్రచారంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక కార్యక్రమాల అమలు పురోగతిని, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్తున్న తీరును మంత్రి సమీక్షించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని, ఎన్నికల రేసులో విజయం కోసం కష్టపడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, వర్క్ ఎప్పుడు గాంధీ, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, డీసీసీ అధ్యక్షులు, ఎస్ ఐ ఆర్ ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొని పార్టీ గెలుపుకు అవసరమైన విలువైన సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.



# సమతామూర్తి స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శనీయం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్

**రాజేంద్రనగర్, (సింగిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ శ్రీరామనగరంలో వేంచేసి ఉన్న 'సమతామూర్తి' కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు సతీమణి కూడా ఈ ఆధ్యాత్మిక పర్యటనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గవర్నర్ దంపతులు ప్రాంగణం లోని 216 అడుగుల భారీ భగవద్రామానుజాచార్యుల సువర్ణ విగ్రహాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారిని కలసి మర్యాదపూర్వకంగా ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి గవర్నర్ దంపతులకు రామానుజాచార్యులు లోకానికి చాటిచెప్పిన సమతా భావంఆశ్రమ ప్రాంగణంలో నిర్మించిన 108 దివ్యదేశాల విశిష్టతఈ బృహత్తర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాన్ని వివరంగా వివరించారు. వెయ్యేళ్ల క్రితమే సమానత్వ సందేశం లసమతామూర్తి దర్శనం అనంతరం గవర్నర్ మాట్లాడుతూ"కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మానవులంతా ఒక్కటేనన్న సమతా భావాన్ని వెయ్యేళ్ల క్రితమే విశ్వానికి చాటిచెప్పిన భగవద్రామానుజుల బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయం. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించేలా ఇంతటి మహత్తరమైన కేంద్రాన్ని తీర్చిదిద్దడం అభినందనీయం." ఈ పర్యటనలో ఆశ్రమ ప్రతినిధులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# జయశంకర్ ఆశయాలే తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకం

**మల్కాజిగిరి, (సింగిడి): )** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వివేకానంద మాన వసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు అన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సంద ర్భంగా గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం లోని గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెం. 28లో ఉన్న ఆయన విగ్రహానికి గ్రూప్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచా ర్య జయశంకర్ జీవితాంతం చేసిన త్యాగాలు, ఉద్యమం పట్ల ఆయనకున్న అంకితభావం భావితరాలకు స్ఫూర్తిదా యకమని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో ఇస్తారి, మనోహర్, తుపాకుల రమేష్, సత్యనారాయణ, లచ్చయ్య తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.



### తల్లిపాలే శిశువుకు మొదటి టీకా
### జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్.



**హుజుర్నగర్ (సింగిడి):** హుజుర్నగర్ మండలం రాయని గూడెం గ్రామంలో అంగన్వాడి 1, 2 లో తల్లిపాల వారోత్సకార్యక్రమం ఘనంగా జరిగింది. అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామంజిగౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాట్లాడుతు తల్లిపాలే శిశువుకు తొలి టీకా ఆరోగ్యానికి తొలి రక్షణ ప్రతి తల్లి బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలన అందించాలి తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం రోగ నిరోధక శక్తికి మూలాధారం దానివల్ల తల్లికి ప్లస్ బిడ్డకి ఇమ్యూనిటీ పవర్ పెరిగి ఆరోగ్యంగా ఉంటారు తల్లిపాలను ప్రోత్సహిద్దాం బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత అంగన్వాడీ టీచర్లు చంద్రకళ నాగమణి అంగన్వాడి ఆయా పేరెంట్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్ ఆశయాలు యువతకు ఆదర్శం



**హుజుర్నగర్ (మఠంపల్లి) (సింగిడి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, మహామేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపి ఓ శ్రీ రాం నవీన్, సూపర్డెంట్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సామా జిక కార్యకర్తలు, ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకు న్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగు నాయక్ , దళిత నాయకులు దేవపంగు ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది మణి వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ కార్యాలయాల ఉద్యోగస్తులు దళిత సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం, కదిరి భోగేశ్వర్.


**హన్మకొండ, (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92 వ, జయంతి సందర్భంగారిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లాఆధ్వర్యములో ఏకశిలా(జయశంకర్) పార్క్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి ఉమ్మడిజిల్లా ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ జయశంకర్ సార్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళు లర్పించారు. కడారి భోగేశ్వర్ మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం ఒక భావోద్వేగం మాత్రమే కాదు,చారిత్రక – సామాజిక – ఆర్థిక అవసరమని శాస్త్రీయ ఆధారాలతో,వాస్తవాలతో దేశానికి వివరించిన మహనీయుడుప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ జిల్లా అసోసియేట్అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ గపార్, కార్యదర్శి ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి,మెకిరి దామోదర్, బత్తిని సారయ్య,పి. విశ్వనాథం ,రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సైడ్ డ్రైనేజీ లో వర్షపు నీరు పోయే విధంగా కాలువలు తీపిస్తున్న సర్పంచ్ శ్రీదేవి
### సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు



**తల్లాడ, (సింగిడి):** తల్లాడ మండలం నూతనకల్ గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ తేలపుట్ట. శ్రీదేవి ఆధ్వర్యంలో 6 వ వార్డు, 7వార్డు లో సైడ్ డ్రైనేజీ లో మట్టిని జేసీబీ ల సహాయం తో తీపించి గ్రామం లో వర్షపు నీరు నిల్వ లేకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా గ్రామ పంచాయతీ లో సైడ్ కాలువలు తీపిస్తూ,ఆ తరువాత పంచాయతీ లో బ్లీచింగ్ స్ప్రే దోమల మందు ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తెలపుట్ట శ్రీదేవి, ఉపసర్పంచ్ తెనాలి సత్యం, వార్డు మెంబెర్స్ వీర బాబు,నాయుడు స్వప్న,పంచాయతీ సెక్రటరీ రాంబాబు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### ఇంకెప్పుడిస్తారు ఇందిరా డెయిరీ ఫామ్ నిధులు
### కడ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**కొడంగల్, (సింగిడి):** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా డైరీ ఫాం నిధులు లబ్ధిదా రులకు ఇంకెప్పుడిస్తారనీ ప్రజాసంఘాల నాయకులు ఆరోపిం చారు. గురువారంతెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రజాసం ఘాల నాయకులు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ కార్యాల యంలో కు వినతిపత్రం సమర్పించారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా డెయిరీ ఫామ్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరైన నిధులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు మరియు పేద రైతులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దీన్ని ప్రారంభించిందని, పథకం ప్రారంభించి తొమ్మిది నెలలు గడిచినా, ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వాహాబ్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్, తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాధిఖ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు కే. చంద్రయ్య, డాక్టర్ నవాజ్, మాజీ సర్పంచ్ ఫాహిముద్దీన్, కొడంగల్ పట్టణ అధ్యక్షులు రఫీక్, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరా డెయిరీ ఫామ్ పథకం అమలులో జాప్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, నిధుల తక్షణ విడుదలతో పాటు కొత్త దరఖాస్తుల స్వీకరణపై ప్రజాసంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

**జిల్లా స్థాయి పోటీల్లో మూడు స్వర్ణ, ఆరు రజత, ఒక కాంస్య పతకాలతో సత్తాచాటిన పారమిత విద్యార్థులు**

**కరీంనగర్, (సింగిడి): ):** కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత లిటిల్ జీనియస్ విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ ల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపి యన్‌షిప్‌కు అర్హత సాధించారు. విద్యార్థులు 3స్వర్ణ, ఆరు రజత, ఒక కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ చాటారని పాఠశాల ప్రధా నోపాధ్యా యులు ప్రశాంత్, కవిత ప్రసాద్ తెలిపా రు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని వి. సిరిచందన జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం సాధించింది. మొదటి తరగతి విద్యా ర్థిని గాలి శ్రేయాన్షి 150 మీటర్లు, 60 మీటర్ల పరుగు పందేల్లో రెండు స్వర్ణ పతకాలు గెలుచు కోగా, ఇల్లందుల అయాన్ బ్రాడ్‌జంప్‌లో స్వర్ణ పతకం సాధించాడు. ఉమ్మే హని (400 మీటర్ల పరుగు), ఆయేషా పర్వీన్ (60 మీటర్ల పరుగు), శనిగరపు తేజవర్ధన్ (60 మీటర్ల పరుగు, బ్రాడ్ జంప్), ఆరోహి గోనె (200 మీటర్ల పరుగు), విలాస్ కస్తూరి (బ్రాడ్‌జంప్) రజత పతకాలు సాధించగా, తన్వి శ్రీ కాంస్య పతకం దక్కించు కుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, వి. యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,




కవిత ప్రసాద్, బాలాజీ, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు జిలానీ, చామ నపల్లి మహేష్, సాదుల రజిత అభినందించారు.

# నగరపాలక సంస్థలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**జయశంకర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి: డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సైద్ధాంతిక బలాన్ని అందించి, తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకుముందు జరిగిన ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ పలు గ్రంథాలను రచించారని గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాగాని కొమురయ్య, సరిల్ల రాజకుమారి ప్రసాద్,



అదనపు కమిషనర్ ఆయాజ్, ఉప కమిషనర్లు ఖాదర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, పశువైద్య అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్

**జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్రసాధన ఉద్యమానికి మార్గదర్శకుడైన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో బలంగా నాటడంతో పాటు యువత, విద్యార్థులను ఉద్యమం వైపు నడిపించిన గొప్ప సిద్ధాంతకర్తగా ఆయన నిలిచారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సామాజిక తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, కార్పొరేటర్ వంగల పవన్, వాసాల రమేష్, చంద్రశేఖర్, జితేందర్, సహనియమిత సభ్యుడు బల్విందర్ సింగ్, కన్నె కృష్ణ, కటకం లోకేష్, గొట్టిముక్కుల రమణ, నాంపల్లి శ్రీనివాస్, బంగారు రాజేంద్రప్రసాద్, గుజ్జేటి శివ, ఉప్పరపెల్లి శ్రీనివాస్, ఆడిచర్ల రాజు, తనుకు సాయికృష్ణ, పాదం శివరాజ్, దేవరకొండ అజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష....



**మల్లాపూర్, (సింగిడి):** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రం లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత, శిశు సంరక్షణ పై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఆమెటి శ్రీలత మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు రెండు గంటల లోపు ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, చిన్నారులు అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని వివరించారు. తల్లిపాలు బిడ్డకు సహజసిద్ధమైన వరమని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశు వులకు అందించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ తేలు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీలు, బాలింతలకు టీహెచ్‌ఆర్ (టేక్ హోమ్ రేషన్) పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, అంగన్‌వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం ఉద్యమించిన మహనీయుడు జయశంకం

**జయశంకర్ చూపిన ఉద్యమ మార్గంలో నడవాలి: బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణరావు**

**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర స్వాప్నికుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణరావు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రొఫెసర్ జయశంకర్ మార్గదర్శకత్వంలోనే ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు.



"నీళ్లు, నిధులు, నియామకాలు" తెలంగాణకే దక్కాలనే లక్ష్యంతో జీవితాంతం ఉద్యమించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, శాతవాహన విశ్వవిద్యాలయం బీఆర్ఎస్‌వీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, కేమసారం తిరుపతి, నగర బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు బొంకూరి మోహన్, నారదాసు వసంత్‌రావు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, నయీం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు వరం
# సీఎం సహాయనిధి

**ప్రతి గడపకు సంక్షేమం-ప్రతి ఇంటికి అభివృద్ధి**

**సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్..**



**జమ్మికుంట, (సింగిడి):** ప్రజలకు ఉపయోగపడే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు త్వరగా అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమాన్ని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ప్రజాపాలన ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం ఇల్లంద కుంట మండల పరిధిలోని ఇల్లందకుంట మండలం, చిన్న కోమటిపల్లి, టేకుర్తి, బూజు నూరు, రాచపల్లి, మల్లన్నపల్లి, శ్రీ రాముల పల్లి, కనగర్తి, లక్ష్మాజీ పల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి గ్రామాల్లో 24 చెక్కులను దాదాపు ఎనిమిది లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి, ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ వద్దకు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇదే సూచన చేశామని తెలిపారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడమని, ఈ సందర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ ఛైర్మెన్ రామారావు, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు, డైరక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారడైజ్‌లో జయశంకర్ జయంతి

**తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి**




**కరీంనగర్, (సింగిడి):** రేకుర్తిలోని పారడైజ్ పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ డాక్టర్ బి. ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధననే జీవిత లక్ష్యంగా భావించి, ఆ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ఆయన ఆశయాలు, సేవలు భావితరాలకు స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జార్జ్--పారడైజ్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బి. ఫాతిమా రెడ్డి, పారడైజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. వసంత, ఉప ప్రధానోపాధ్యాయుడు ఎ. మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వరుసగా వెలుగులోకి వస్తున్న అవినీతి వ్యవహారాలు..

**ఆత్మకూర్ జీపీఓ ఏసీబీ వలలో..సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన కేసులో కొనసాగుతున్న దర్యాప్తు**

**మెట్‌పల్లి, (సింగిడి):** మెట్ పల్లి ప్రాం తంలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన రెండు వేర్వేరు వ్యవహారాలు వరుసగా వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు ఆత్మకూర్ గ్రామపంచాయతీ గ్రామ పాలన అధికారి (జీపీఓ) లంచం స్వీకరిస్తున్న సమయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడినట్లు అధికారులు ప్రకటించగా, మరోవైపు మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో భూ రిజిస్ట్రేషన్ పత్రాల వ్యవహారానికి సంబంధించిన కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామపంచాయతీలో గ్రామ పాలన అధికారిగా పనిచేస్తున్న మాతే రాజేష్ (37), ఫిర్యాదుదారుడి పట్టాదారు పాస్‌బుక్‌లో పేరు సవరణకు సంబంధించి ఉన్నత రెవెన్యూ అధికారికి పంపాల్సిన విచారణ నివేదికను అనుకూలంగా సమర్పిస్తానని చెప్పి రూ. 5 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు ఆధారంగా కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు గురువారం వల పన్ని, జీపీఓ కార్యాలయంలో లంచం స్వీకరిస్తున్న సమయంలో ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అధికారుల కథనం ప్రకారం, ఫిర్యాదుదారుడు సూచన మేరకు లంచం మొత్తాన్ని అధికారి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచగా, అనంతరం ఆ బ్యాగ్‌లో నుంచి రూ. 5 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిర్వహించిన రసాయన పరీక్షలో అనుకూల ఫలితం వచ్చినట్లు








**లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి సమాచారం ఇవ్వండి**


ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేసినట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచించింది. అలాగే వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్‌లో తెలంగాణ ఏసీబీ, ఎక్స్ (మాజీ ట్విట్టర్)లో ఏవత్రీఖఅస్త్రుఊూజది ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ వెల్లడించింది.

ఏసీబీ వెల్లడించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు, ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపింది. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందని పేర్కొంది. మరోవైపు, ఇటీవల మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో జరిగి నట్లు ఆరోపణలు వచ్చిన భూ రిజిస్ట్రేషన్ వ్యవహా రంలో నకిలీ పత్రాలు, ఫోర్జరీ చేసిన సంతకాలు, నకిలీ ముద్రల వినియోగంపై నమోదైన కేసులో ఒక డాక్యుమెంట్ రైటర్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇతర అంశాలపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఈ వ్యవహారంలో తుది నిర్ధారణకు రావడం సాధ్యం కాదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఈ రెండు వేర్వేరు ఘటనలు వెలుగులోకి రావడంతో ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలపై నిష్పాక్షికంగా విచారణ పూర్తి చేసి, చట్టప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జయశంకర్‌కు ఘన నివాళులు

**తెలంగాణ సాధనలో ఆయన త్యాగం**

**భావితరాలకు స్ఫూర్తి: మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, (సింగిడి):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు, ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే జీవిత ధ్యేయంగా చేసుకుని నిరంతరం పోరాడిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్, గొట్టిముక్కల వెంకటరమణ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామోజు రవీంద్రాచారి, శ్రీమంతుల సదాశ్రీ, తిప్పారపు శ్రీనివాస్, గద్దె జగదీశ్వరాచారి, కట్ట రవీందర్, కనపర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణను**

# వంద శాతం పూర్తి చేయాలి

**క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం**

**కరీంనగర్, (సింగిడి):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తిచేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని జిల్లా కాం గ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మె ల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి తొలి విడతలో 3,500, రెండో విడతలో మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని పార్టీ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులంతా ఐకమత్యం తో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తా మని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.




# జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

**ఆగస్టు 9న కరీంనగర్‌లో జిల్లా స్థాయి సమావేశం ఉమ్మడి జిల్లా నాయకుడు కందుల రాజిరెడ్డి**

**కరీంనగర్, (సింగిడి):** 9న కరీంనగర్‌లో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన ఆత్మీయ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉమ్మడి జిల్లా నాయకుడు కందుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భగత్‌నగర్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వాసర గార్డెన్‌లో జరగనున్న ఆత్మీయ సభకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్‌కే సాగర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు చల్మెడ ఆనందరావు ఆస్పత్రి ఎదురుగా నూతన జనసేన పార్టీ పార్లమెంటు స్థాయి



కార్యాలయాన్ని ప్రారంభించి, అనంతరం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, మార్కెట్ రోడ్డులోని అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, అక్కడి నుంచి వాసర గార్డెన్‌కు ర్యాలీగా చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కరీంనగర్‌కు చెందిన పొలాస వాసు నాగరాజు, ఖమ్మం శ్రీనివాస్, తిరుపతి సాయి గణేష్, అర్జున్ స్వామితో పాటు సుమారు 50 మంది జనసేన పార్టీలో చేరగా, కందుల రాజిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ నాయకులు కాసరాజు, వీర్ల శ్రీనివాసరావు, మహాదేవ్ రాజ్‌కుమార్, పొన్నాల తిరుపతి, వేణుగోపాల్ రెడ్డి, జంగ మహేష్, రేగుల హరీష్, గాలిపెల్లి కుమార్, అన్వేష్ రెడ్డి, కందగట్ల సరూప, వేముల శిరీష, శకుంతల, సుజాతతో పాటు జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో
# హరిత ఉత్సవం

**పర్యావరణ పరిరక్షణ ప్రతి విద్యార్థి బాధ్యత,**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, (సింగిడి):** స్థానిక వావిలా లపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలలో గురువారం హరిత ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లా డుతూ, చెట్లను సంరక్షిం చడం, పెంచడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, వాటి ద్వారా సమాజంలో కాలుష్యాన్ని నియంత్రించ వచ్చని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావర ణాన్ని పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే హరిత ప్రదర్శన, వ్యర్థ పదార్థాలతో వినూత్న వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్ల ప్రదర్శన, పర్యావరణ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను ఆకట్టుకు నేలా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు, పోస్టర్లను డాక్టర్ నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆకుపచ్చని దుస్తుల్లో పాల్గొన్న విద్యార్థులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ప్రాంగణాన్ని హరిత అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్ జీ స్టిక్కర్ కాంపెయిన్

**జమ్మికుంట (సింగిడి):** యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ ఆధ్వర్యంలో శాంతియుతంగా జెన్ జీ స్టిక్కర్ క్యాంపైన్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కో ఇంచార్జి యశస్వి జైస్వాల్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు థామస్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం, జవాబుదారీతనం రాజ్యాంగ విలువల కోసం తమ గళాన్ని పెంచి ప్రభుత్వం నుండి సమాధానం వచ్చేవరకు ఈ పోరాటం చేస్తాం . ఈ ప్రచారం ప్రజల గొంతును విస్మరించలేరని కేంద్ర ప్రభుత్వానికి ఒక రిమైండర్. ఉద్యమం కొనసాగుతుంది. యువత మాట్లాడుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమనికి యూత్ కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు , జిల్లా కార్యదర్శిలు అజయ్ ,రేవంత్, అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, శ్రీకాంత్ , అసెంబ్లీ ఉపాధ్యక్షులు చిన్నల శ్రీకాంత్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శనిగరం తరుణ్ కుమార్, ఉమ్మడి సందీప్, మండల ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,విష్ణువర్ధన్, అరుణ్, రాచపల్లి సాగర్ , సుమన్, రోహిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి వంశీ అజిత్ నాయకులు పాల్గొన్నారు.






# 'వారణాసి' వీడియో లీక్..

దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వారణాసి సినిమాకు లీకులు బెడద ఎక్కువగానే ఉంటున్నది. ఈ సినిమా కోసం భారీ సెట్స్ వేసి.. పకడ్బందీగా సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పటికీ.. ఈ సినిమా కోసం షూట్ చేస్తున్న కీలక సన్నివేశాలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టు చేసి లీక్ చేస్తున్నారు. ఈ లీకుల బెడదతో చిత్ర యూనిట్ ఆందోళనకు గురి అవుతున్నట్టు సమాచారం.

గతంలో కూడా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు మీడియాలో లీక్ అయ్యాయి. అయితే తాజాగా 20 సెకన్ల నిడివి ఉన్న ఓ సన్నివేశాన్ని కొందరు లీక్ చేయడంతో ఆ



విషయం సోషల్ మీడియాలో ట్రెండింగ్గా మారింది. దర్శకుడు రాజమౌళి తన సినిమా షూటింగ్ స్పాట్‌ను అన్ని రకాలుగా దిగ్బంధం చేస్తారు. లోపలి విషయాలు బయటకు పొక్కకుండా సాంకేతికంగా చాలా జాగ్రత్తలు తీసుకొంటారు. సినిమా కోసం పనిచేసే ప్రతీ ఒక్కరి నుంచి లీక్‌లు చేయకుండా అగ్రిమెంట్స్ రాయించుకొంటారు. ఎవ్వైనా విషయాన్ని బయటకు లీక్ చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడమనే పాయింట్‌తో కూడిన అగ్రిమెంట్‌పై సంతకాలు కూడా చేయించుకొంటారు. అయినా ఆయన షూటింగ్‌లకు సంబంధించిన లీకుల బెడద తప్పకపోవడం ఆందోళనకరంగా మారింది. వారణాసి సినిమా షూటింగును ఒడిశాలోని ఓ మారుమూల ప్రాంతంలో చిత్రీకరించారు. అయితే కెమెరాకు అందని దూరంలో ఉన్న సన్నివేశాలను షూట్ చేసి వాటిని కొందరు లీక్ చేశారు. ఇక ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ సమయంలో రామోజీ ఫిలిం సిటీలో పకడ్బందీగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి దొంగచాటుగా షూట్ చేసి లీక్ చేశారు. గ్లింప్స్‌ను అధికారికంగా రిలీజ్ చేయడానికి ముందే అది సోషల్ మీడియాలో విడుదల కావడం షాకిచ్చింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన 20 సెకన్ల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నదనే సమాచారం మరోసారి భారీ షాక్‌కు గురి చేసింది. కొందరు ఈ క్లిప్పింగ్ గురించి సోషల్ మీడియాలో మాట్లాడుతూ.. రక్తంతో రాసిన కథ. దానిని సిరాతో ముందుకు తీసుకెళ్లలేం. ముందుకు వెళ్లాలంటే రక్తమే అడుగుతుంది అనే డైలాగ్స్ ఉన్నట్టు నెటిజన్లు షేర్ చేసుకొంటున్నారు. మహేష్ బాబు షర్ట్ లేకుండా.. రక్తంలో తడిచిన వీడియో ఫ్యాన్స్‌కు క్రేజీగా మారినట్టు తెలుస్తున్నది. అయితే ఈ వీడియోను ఎక్కువగా ప్రచారం జరుగకుండా తొలగించే ప్రయత్నాలు వేగవంతం చేసినట్టు తెలిసింది.

## విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్



టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'దిష్టంతా పోవాలే' అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'ది ప్యారడైజ్' వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఓటీటీ లోకి జన నాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు'). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. 'జన నాయగన్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జీ5' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ పవర్‌ఫుల్ విలన్‌గా మెప్పించారు. వీరితో పాటు ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, నరైన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు.



సిన్మా సింగిడి
Cinma Singidi

శనివారం
8-8-2026

## 'కొరియన్ కనకరాజు'కు అదిరిపోయే ఆరంభం



వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా 'కొరియన్ కనకరాజు'కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.

## బిగ్ బాస్'లోకి సాధనా నాయుడు!?

బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పాపులర్ అయిన 'బిగ్ బాస్' ఇప్పుడు పదో వసంతంలోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు 'బిగ్ బాస్ 10: దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబవుతోంది. ప్రతి సీజన్‌లో సినిమా ప్రమోషన్స్, టాలీవుడ్ తారల సందడితో కోలాహలంగా మారే బిగ్ బాస్ వేదిక, ఈసారి పదింతల వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. బిగ్ బాస్ 10కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎన్నో ఊహాగానాలు బయటకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ హాట్ లేడీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పేరు సాధనా నాయుడు. సోషల్ మీడియాలో తన ప్రత్యేకమైన కంటెంట్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఈమె ఒకరు. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్, ట్రావెల్‌తో పాటు రోజువారీ జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన వీడియోలు, ఫోటోలు పంచుకుంటూ ఆమె సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న ఈ పిల్ల ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల్లో సందడి చేస్తుంటుంది. సోషల్ మీడియాలో ట్రెండ్స్‌కు అనుగుణంగా కొత్త తరహా కంటెంట్‌ను అందించడం ఆమె ప్రత్యేకత. అలాగే తన స్టైలిష్ ప్రెజెంటేషన్, ఆకట్టుకునే ఫోటోషూట్లు, ట్రెండింగ్ రీల్స్‌తో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తుంటారు సాధనా నాయుడు. డిజిటల్ క్రియేటర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీకి బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని, అందుకు ఆమె అంగీకారం కూడా ఇచ్చిందని టాక్. ఈ పేరు బయటకు రావడంతో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీ కోసం వెతికే జనం అమాంతం పెరిగిపోయారు. ఆ పేజీలో సాధనా నాయుడు ఫొటోస్ చూసి.. సోషల్ మీడియాలోనే ఈ రేంజ్ మసాలా దట్టిస్తోందంటే ఇక బిగ్ బాస్ హౌస్ లో రచ్చే ఉంటుందేమో అని అంతా అంచనా వేస్తున్నారు.........

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090